

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ప్రతి రోజూ టీడీపీ ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్ట్ చేస్తేనో, అడ్డుకుంటేనో తప్ప ఈ ప్రభుత్వానికి పొద్దు గడవడం లేదు. దళితుల భూముల రక్షణ కోసం పోరాడుతున్న పాలకొల్లు ఎమ్మెల్యే రామానాయుడుని అరెస్ట్ చేసి వేధించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న నిమ్మల రామానాయుడుని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారిదే అగ్రస్థానం

## చంద్రబాబు వెల్లడి



**తెలుగువారంతా సంపన్నులు కావాలన్నదే టిడిపి ధ్యేయం**

**తెలంగాణలో పాలకులు ఏపిలో మాదిరి విధ్వంసం చేయలేదు**

**టిటిడిపి నాయకులు బాగా పనిచేస్తున్నారు**

**తెలుగువారి స్థాయి పెంచింది తెలుగుదేశమే**

**టిడిపి కారణంగానే దేశంలో నంబర్ వన్ గా తెలంగాణ**

హైదరాబాద్ అభివృద్ధిలో అడుగడుగునా టిడిపి కృషి వుంది. నేను ప్రారంభించిన ఐటి, నాలెడ్జ్ ఎకానమీకి వెన్నెముక గా నిలిచింది. నాలెడ్జ్ ఎకానమీ లో తెలుగువారు నంబరు వన్ స్థానంలో వున్నారు. ప్రతి తెలుగువాడు సంపన్నుడు కావాలన్నదే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం పార్టీ శ్రేణులను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా టిటిడిపి ఆధ్వర్యంలో చంద్రబాబును ఘనంగా సన్మానించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ తెలంగాణాలో సైతం టిడిపి బలమైన పార్టీగా తయారవుతుందని 3లో

# జగన్ పాలనలో అత్యధికంగా నష్టపోయింది రెడ్డి సామాజికవర్గమే

## నారా లోకేష్

**నాలుగేళ్లలో బాగుపడింది ఆ నలుగురు రెడ్లు మాత్రమే**

**అపోహలు వీడండి. రెడ్డిసోదరులకు అండగా ఉంటాం**

**అధికారంలోకి వచ్చాక తప్పుడు కేసులు తీసేస్తాం**

**టిడిపిలోనే రెడ్లకు సముచితమైన గౌరవ మర్యాదలు**

**రెడ్డి సామాజికవర్గీయులతో యువనేత నారా లోకేష్**



నేను పాదయాత్ర మొదలు పెట్టిన తర్వాత ఎదురైన సమస్యలు చూశాక జగన్ పాలనలో ఎక్కువ నష్టపోయింది రెడ్డి సోదరులేనని తెలిసిందని, జగన్ చేతిలో రెడ్డి సామాజికవర్గం బాధితులుగా మారారని టెలుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. కడప పుత్తా ఎస్టేట్స్ లో రెడ్డి సామాజికవర్గీయులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో యువనేత లోకేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో కేవలం నలుగురు రెడ్లు మాత్రమే బాగుపడ్డారు. సజ్జల, సాయిరెడ్డి, పాపాల పెద్ది రెడ్డి, సుబ్బా రెడ్డి కి తప్ప ఏ ఇతర కుటుంబానికి న్యాయం జరగలేదు. రెడ్డి సోదరులు మొదటి నుండి తెలుగుదేశం కి అండగా నిలిచారు. జగన్ పాలనలో రెడ్లకు కనీస గౌరవం దక్కడం లేదు. తెలుగుదేశం పార్టీ మాత్రమే రెడ్డి సామాజిక వర్గానికి గౌరవం ఇచ్చింది. 2014 నుండి 19 వరకూ రెడ్లకు ముఖ్య పదవులు ఇచ్చాం. జగన్ కొన్ని అపోహలు కల్పించాడు. నిజం ఇంటి గడప దాటే ముందు అబద్ధం ప్రపంచాన్ని చుట్టి వచ్చింది. జగన్ చేసిన 11లో

# ఆదాయం మిన్న.. సంక్షేమం సున్నా

**టిడిపి కంటే వైసీపీ హయాంలో ఆదాయం రూ.1.2 కోట్లు అధికం**

**వైసీపీ హయాంలో సంక్షేమ వ్యయం 20.57 శాతం తక్కువ**

**నాలుగేళ్లలో రూ. 6,72,511 కోట్ల అప్పు**

**ప్రజలపై తలసరి అప్పు రూ.2 లక్షలు**

**మహానాడులో తెలుగుదేశం తీర్మానం**




నీకు రక్షణ కల్పించమని నానే అడుగుతున్నావు గానీ, నాకే ఈ ప్రభుత్వంలో రక్షణ లేదయ్యా సామీ!

వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజల కొనుగోలు శక్తి దారుణంగా పడిపోయింది. పొదుపు శక్తి పూర్తిగా మందగించింది. గత నాలుగు సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి మచ్చుకైనా లేదు. జాతీయంగా, అంతర్జాతీయంగా ఆంధ్రప్రదేశ్ అప్రదిష్టపాలైంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రాకపోవటంతో పాటు, వున్న పరిశ్రమలు సైతం తరలివెళ్లిపోయే పరిస్తితి నెలకొని వున్నది. ఫలితంగా నిరుద్యోగం ప్రబలింది. అన్నీ వర్గాల ప్రజలలో అశాంతి, అసహనం నెలకొంది. ప్రభుత్వ విధానాల ఫలితంగా రాష్ట్రం అంధకారంలోకి జారిపోయింది. భావితరాల భవిష్యత్ అగమ్యగోచరం అయింది. ప్రభుత్వ ఆర్థిక నిర్వహణలో లోపాలున్నాయని కాగ్ అభ్యంతరాలు లేవనెత్తింది. అసెంబ్లి కి చూపకుండా, చెప్పకుండా లక్షా ఇరవై వేల కోట్లు అప్పు చేసిందని కాగ్ స్వయంగా 2022 మార్చి తో ముగిసే ఆర్థిక సంవత్సరపు పరిస్తితి గురించి చెప్పిందంటే పరిస్తితి ఎంత దారుణంగా వుందో ఊహించుకోవచ్చు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అయిదేళ్ళ ఆదాయం కంటే వైసీపీ ప్రభుత్వ నాలుగేళ్ల ఆదాయం రూ. 1.2 లక్షల కోట్లు అధికం. అయినా సంక్షేమానికి 25 శాతం వ్యయం కాకపోవటాన్ని ఏవిధంగా పరిగణించాలి. టిడిపి ప్రభుత్వ హయాంలో కంటే వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమానికి 20.57 శాతం తక్కువ ఖర్చు పెట్టినట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో రూ. 6,72,511 కోట్లు అప్పు చేసి రాష్ట్ర ప్రజలపై రూ. 2 లక్షల తలసరి అప్పు పెంచిన విషయం బహిరంగ రహస్యమే.

(అప్పుల తిప్పలు.. వడ్డీల ఊబిలో రాష్ట్రం పూర్తి వివరాలు లోపలి పేజీల్లో..)

చైతన్యరథం

# కడపలో కిక్కిరిసిన యువగళం పాదయాత్ర

- దారిపొడవునా యువనేతకు జన నీరాజనాలు
- అడుగడుగునా హారతులు, వినతుల వెల్లువ



నేడు మిషన్ రాయలసీమపై ప్రముఖులతో ముఖాముఖి

కడప: ముఖ్యమంత్రి జగన్ సొంత జిల్లా కడప గడ్డపై యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సందర్భంగా జన ప్రభంభజనం పెల్లుబికింది. 118వరోజు యువగళం పాదయాత్ర కడప పుత్తా ఎస్టేట్ నుంచి ప్రారంభం కాగా, యువగళం పాదయాత్ర పొడవునా జనం పోటెత్తారు. యువనేత కోసం కడప ప్రజలు రోడ్లవెంట బారులు తీరడంతో కడప నగరం కిక్కిరిసిపోయింది. కడపలో యువనేత నారా లోకేష్ జనం నీరాజనాలు పట్టారు. పాదయాత్ర ప్రారంభంలో యువనేతకు ఆపిల్ పండ్లతో తయారుచేసి గజమాలను వేసి ఘనంగా సత్కరించారు. దారిపొడవునా



యువనేతకు హారతులిస్తూ నీరాజనాలు పట్టారు. లోకేష్ ని చూసేందుకు మహిళలు, యువత, వృద్ధులు భారీగా రోడ్లపైకి తరలివచ్చారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న భవనాల పైకి ఎక్కి యువనేతకు అభివాదం చేశారు.



వివిధ వర్గాల ప్రజలు లోకేష్ ని కలిసి తమ సమస్యలు చెప్పుకోవడానికి పోటీపడ్డారు. అందరి సమస్యలు ఓపికగా విని అధికారంలోకి వచ్చిన తరువాత అందరి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి భరోసా ఇచ్చారు. దారిపొడవునా మహిళలు, నిరుద్యోగులు, వ్యాపారులు, ముస్లింలు, భవన నిర్మాణ కార్మికులు, బ్రాహ్మణులు, నగరంలోని వివిధ డివిజన్ల ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. 118వరోజు యువనేత



లోకేష్ 7.4 కి.మీ దూరం నడిచారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1516.8 కి.మీ. మేర పూర్తయింది. ఇదిలావుండగా బుధవారం సాయంత్రం



కడప రాజరాజేశ్వరి కళ్యాణమండపం ఎదుట ప్రాంగణంలో రాయలసీమ ప్రముఖులతో యువనేత లోకేష్ మిషన్ రాయలసీమ పేరుతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో టిడిపి అధికారంలోకి వచ్చాక రాయలసీమలో చేపట్టబోయే పనులపై యువనేత లోకేష్ కీలక ప్రకటన చేయనున్నారు. ఉమ్మడి రాయలసీమకు చెందిన ప్రముఖులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు.

తెలుగుదేశం కుటుంబం..ఆదుకునే అనుబంధం!

తెలుగుదేశం పార్టీలో కార్యకర్త నుంచి కార్యదర్శి వరకూ ఒక కుటుంబంగా భావిస్తారు. అభిమాని నుంచి అధ్యక్షుడి వరకూ కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ సాయం అందిస్తారు. ఇటీవల కడప పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి నరసింహ చనిపోగా, వారి కుటుంబాన్ని టిడిపి ఆదుకుంది. తమకి అండగా నిలిచిన టిడిపి ఆశాకిరణం నారా లోకేష్ ని పాదయాత్రలో కలిసి కృతజ్ఞతలు తెలియజేసింది నరసింహ కుటుంబం. ఐటిడిపి 2 లక్షలు, స్థానిక నాయకులు 2 లక్షలు, టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు 5 లక్షలు కలిపి మొత్తం 9 లక్షలు సాయంగా అందించారు. నరసింహ భార్యకి ఉద్యోగం, కూతురిని చదివించే బాధ్యత కూడా తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తలను కుటుంబసభ్యుల్లా భావించి ఆదుకోవడం ఒక్క తెలుగుదేశం పార్టీకి మాత్రమే సాధ్యమని మరోసారి నిరూపించారు.

యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:

కరెంటు బిల్లు ఎక్కువైందని పెన్షన్ తీసేశారు

-పెంచలమ్మ, చిన్నచౌక్ రోడ్, కడప

గత ప్రభుత్వంలో నాకు నా భర్తకి ఇద్దరికీ పెన్షన్ వచ్చేది. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నా భర్తకు ఇచ్చి నాకు తొలగించారు. గత ఏడాది నా భర్త కూడా పెన్షన్ తొలగించారు. ఎందుకు తొలగించారని అడిగితే విద్యుత్ 400 యూనిట్లుపైన విద్యుత్ వాడుతున్నారని చెప్పారు. మాకు ఉన్న చిన్న రెండో రూమ్ రూ.1,000లకు స్టూడెంట్స్ కి రెంటుకు ఇచ్చాము. రెండు రూముల కలిపి ఒకటే మీటర్ ఉంటుంది. ఆ 4 00 యూనిట్లు కూడా ఎండాకాలంలోనే వస్తుంది.. మిగతాకాలంలో 250 యూనిట్లకు మించి రాదు. మా కొడుకు కోడలు కూడా మాతో ఉండరు వారు వేరుగా కాపురం పెట్టుకున్నారు.

చెత్తపన్నుతో నడ్డి విరుస్తున్నారు

-చిన్న రాములు, ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకురాలు

ఎనిమిది ఏళ్లుగా ఫాస్ట్ ఫుడ్ జ్యూస్ పాయింట్ నడుపుకుంటున్నా. రోజు మొత్తం మీద మాకు రెండు కేజీలు చెత్త కూడా ఉండదు. కానీ మెయిన్ రోడ్ లో ఉన్నామని నెలకు రూ.120 వసూలు చేస్తున్నారు. నెలకు నాలుగు గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తాం.. అందులో ఒకటి మాత్రమే రాయితీ మీద వస్తుంది.. మిగతా మూడు కమర్షియల్ సిలిండర్ల రూపంలో కొనుగోలు చేయాల్సి వస్తుంది. విద్యుత్ బిల్లు కూడా విపరీతంగా వస్తోంది. గత ఏడాదికి.. ఇప్పటికి వసూలు చేస్తున్న విద్యుత్ బిల్లులకు చాలా తేడా ఉంది.

పంటల బీమా రాలేదు

-తాటిమాకుల సిద్ధారెడ్డి, పెండ్లిమర్రి

గత జూన్ లో ఐదు ఎకరాలు వరి నాటాను. కొప్పునూర్చటానికి అన్ని కోసి ఓదెలు పెట్టాను. కానీ వర్షం వచ్చి మొత్తం తడిసిపోయింది. ఎకరాకు 25 బస్తాలు అయినప్పటికీ.. ధాన్యం తడవడం వల్ల తక్కువ రేటుకు కొన్నారు. పోయిన మార్చి కూడా ఐదు ఎకరాలు నాటాను. అకాల వర్షాల వల్ల ఆ పంట కూడా దెబ్బతిన్నది. ఎకరాకు ఐదు బస్తాలు మాత్రమే అయింది. బీమా పరిహారం కూడా ప్రభుత్వం నుంచి రాలేదు. మందుల రేట్లు విపరీతంగా పెరిగాయి.

వైసిపికి ఓటేయాలని బెదిరించారు

-సింగం నాగరాజు, కడప టౌన్.

నా భార్య పారిశుద్ధ్య కార్మికురాలుగా అవుట్ సోర్సింగ్ పనిచేసేది. గత కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయలేదని ఉద్యోగం నుంచి తీసేశారు. ఉద్యోగంలో ఉండాలంటే వైసీపీకి ఓటు వేయాలని కార్మికులందరినీ బెదిరించారు. కుటుంబాన్ని పోషించుకునేందుకు బెంగళూరు వలస వెళ్లాము. ముఖ్యమంత్రి సామాజికవర్గం ఏం చెప్తే ఇక్కడ అదే వేదం.





# జగన్ పాలనలో అత్యధికంగా నష్టపోయింది రెడ్డి సామాజికవర్గమే

(మొదటి పేజీ తరువాయి)

అసత్య ప్రచారాన్నినమ్మి రెడ్డి సోదరులు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో రెడ్డి కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. నిన్నే టీడీపీ నాయకుడు జయరాంరెడ్డిపై వైసీపీ నాయకులు దాడి చేశారు. పేదరికానికి కులం, మతం, ప్రాంతం ఉండదు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెడ్ల లో ఉన్న పేదలను ఆదుకుంటాం. రెడ్డి భవనం ఏర్పాటుకు సహకరిస్తాం. పెండింగ్ బిల్లులు అన్ని టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే వడ్డీతో సహా చెల్లిస్తాం. కాంట్రాక్టర్లు అధైర్య పడొద్దు. పాదయాత్ర లో రాయలసీమ రైతుల కష్టాలు నేను చూసాను. రాయలసీమ ను హార్టికల్చర్ హబ్ గా తయారు చేస్తాం. దానిమ్మ, అరటి, బొప్పాయి, మామిడి, కర్జూరం తదితర పంటలు వేసేలా అధిక ప్రోత్సాహం ఇస్తాం. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఎటువంటి పంటలు వెయ్యాలి, అందులో కొత్త రకాలు తీసుకొచ్చేందుకు పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. గతంలో లాగానే 90 శాతం సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ అందిస్తాం. పెట్టుబడి తగ్గించి, గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు.

### వ్యవసాయానికి పాత బీమా పథకం అమలుచేస్తాం

రాయలసీమ రైతులకు సరైన ప్రోత్సాహం ఇస్తే బంగారం పండిస్తారు. వ్యవసాయానికి పాత భీమా పథకాన్ని అమలు చేస్తామని లోకేష్ చెప్పారు. జగన్ పాలనలో రెడ్ల పైనే వేధింపులు ఎక్కువ అయ్యాయి. రెడ్ల ఆస్తుల పై దాడులు చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన



వెంటనే అక్రమ కేసులు అన్ని తొలగిస్తాం. చట్టాన్ని అతిక్రమించి వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకుంటాం. నా వ్యక్తిగత సిబ్బంది లో కూడా రెడ్లు ఉన్నారు. నేను నమ్మే వాస్తు సిద్ధాంతి జయరాం రెడ్డి. రెడ్డి సోదరులు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దు. రాంగోపాల్ రెడ్డి కి ఎమ్మెల్సీ సీటు ఇచ్చి గెలిపించుకున్నాం. జగన్ లా దొంగ హామీలు ఇచ్చి మోసం చెయ్యను. ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం. జగన్ గోబెల్స్ ప్రచారం





నమ్మొద్దు. టీడీపీ లో మాత్రమే రెడ్లకు గౌరవం దక్కుతుంది. పరిపాలన ఒకే చోట...అభివృద్ధి వికేంద్రీకరణ టీడీపీ నినాదం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి స్థానికంగా ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.

### ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఫ్యాక్షన్ బాధితులకు సాయం

ఫ్యాక్షన్ లో ఇబ్బంది పడిన కుటుంబాలను ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆదుకుంటున్నాం. మీ తమ్ముడు పిల్లల్ని చదివించే బాధ్యత నాది అంటూ రామచంద్రారెడ్డికి లోకేష్ భరోసా ఇచ్చారు. మీ తమ్ముడ్ని చంపిన వారిని టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటాం. రెడ్డి కార్పొరేషన్ పెట్టడమే తప్ప జగన్ ఒక్క రూపాయి కేటాయించలేదు. టీడీపీ వచ్చిన వెంటనే రెడ్ల లో ఉన్న పేదలకు సాయం చేస్తాం. రైతులకు కులం ఉండదు. ఇప్పుడు రైతుల్లో కూడా జగన్ ప్రభుత్వం కులం చూస్తుంది. మోటార్ల మీటర్లు పెట్టి రైతులను వైసీపీ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుంది. పులివెందులకు నీళ్ల ఇచ్చిన ఘనత టీడీపీ ది. విద్యా దీవెన, వసతి దీవెన అంత చెత్త కార్యక్రమం మరొకటి లేదు. ఫీజులు సకాలంలో చెల్లించక యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. తల్లిదండ్రులు, విద్యార్థులు తీవ్ర మానసిక ఆందోళనలో ఉన్నారు. సుమారు 2 లక్షల మంది విద్యార్థులకు జగన్ పాలన వలన సర్టిఫికేట్లు రాక ఇబ్బంది పడుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒన్ టైం సెటిల్మెంట్ చేసి సర్టిఫికేట్లు అందజేస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజ్ ఫీజు రీయింబర్స్మెంట్, విదేశీ విద్య పథకం తిరిగి ప్రారంభిస్తాం. మునమ్మ



కుమారుడిని ప్రత్యర్థులు చంపేస్తే పిల్లల్ని టీడీపీ చదివించింది. అది రెడ్ల పట్ల టీడీపీకి ఉన్న చిత్తశుద్ధి అని లోకేష్ పేర్కొన్నారు.

### ముఖాముఖి సమావేశంలో రెడ్డి సామాజికవర్గీయుల అభిప్రాయాలు

ముఖాముఖి సమావేశంలో పలువురు రెడ్డి సామాజికవర్గ ప్రతినిధులు తమ మనోభావాలను వెల్లడించారు. బాలకృష్ణా రెడ్డి మాట్లాడుతూ రెడ్లలో ఉన్న పేదలను ఆదుకోవాలి. ఏపిలో రెడ్డి భవనం ఏర్పాటుకు సహాయం చెయ్యాలని కోరారు. రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టులు చేసి నష్టపోయాం. జగన్ పాలనలో పెండింగ్ బిల్లులు ఇవ్వడం లేదన్నారు. అంకి రెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో రెడ్లు ఎక్కువుగా వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నాం. ఇప్పుడు ఎటువంటి సాయం అందడం లేదు. డ్రిప్ ఇరిగేషన్ కూడా ఇవ్వడం లేదని తెలిపారు. నాగ భూషణ్ రెడ్డి మాట్లాడుతూ జగన్ మొదట కూల్చిన ఇళ్లు నాదే. ఇంట్లో 80 లక్షల రూపాయల సామాన్లు కూడా దోచుకుపోయారు. అక్రమ కేసులు పెట్టి వేధించారు. ఎంత ఇబ్బంది పెట్టినా పోరాడతానని చెప్పారు. అధికారంలోకి వచ్చాక అక్రమ కేసులు తొలగించాలని కోరారు. ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చదువుకున్న రెడ్డి యువతకు రాష్ట్రంలో ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానికంగా ఉద్యోగాలు కల్పించాలని విజ్ఞప్తిచేశారు. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జగన్ సిఎం అయిన వెంటనే నా తమ్ముడ్ని మర్డర్ చేశారు. ఇప్పటి వరకూ నాకు న్యాయం జరగలేదు. పైగా వ్యక్తిగత కక్షలు అని ముద్ర వేశారని అన్నారు. పాపిరెడ్డి మాట్లాడుతూ జగన్ అనేక హామీలు ఇచ్చాడు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాను. రైతులను కార్పొరేషన్ ద్వారా ఆదుకుంటాం అని హామీ ఇచ్చాడు. ఒక్క రూపాయి సాయం చెయ్యలేదన్నాడు. మునమ్మ మాట్లాడుతూ నా కొడుకుని హత్య చేశారు. నా ఆస్తి లాక్కున్నారు. వైసీపీ నాయకులు వేధిస్తున్నారని ఆవేదన చెందింది. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం లేక పేద విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు.



చైతన్యరథం

# బ్రాహ్మణ సంక్షేమ పథకాలు అన్నీ పునరుద్ధరిస్తాం

నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే గతంలో బ్రాహ్మణులకు అందజేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం కడప మాసియా సర్కిల్ లో బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. టీడీపీ పాలనలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణ సంక్షేమ పథకాలన్నింటినీ రద్దు చేశారు. బ్రాహ్మణ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రాహ్మణుల స్థితిగతులు రోజురోజుకు అధ్వానంగా తయారవుతున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక కార్పొరేషన్ ను పునరుద్ధరించి, పథకాలు అమలు చేయాలి. బ్రాహ్మణులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి. స్వయం ఉపాధి పథకాల ద్వారా బ్రాహ్మణ స్వయం ఉపాధికి సహకరించాలి. విదేశీవిద్య రుణాలు పునరుద్ధరించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కులానికొక కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటుచేసి అన్నివర్గాలను దారుణంగా మోసగించారు. గత టిడిపి ప్రభుత్వంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా రూ.282 కోట్లతో 1,54,182 మంది బ్రాహ్మణులకు లబ్ధి చేకూర్చాం. వేదవ్యాస పథకం ద్వారా వేద విద్యాభ్యాసాన్ని ప్రోత్సహిస్తూ వేద విద్యాలయాలలో ఫుల్ టైం కోర్సు గా వేదాలు, స్మార్తం అభ్యసిస్తున్న పేద బ్రాహ్మణ విద్యార్థులకు రూ.21.60 లక్షల లబ్ధి చేకూర్చడం జరిగింది. పురోహితులు, అర్చకులు, వేదపండితుల కుమార్తెలకు కళ్యాణమస్తు పథకం ద్వారా రూ.75 వేలను కానుకగా అందించాం. గాయత్రి విద్యా పథకం ద్వారా, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల అనే విచక్షణ లేకుండా అత్యుత్తమ ప్రతిభ కనపరచిన 761 మంది విద్యార్థులకు రూ.76 లక్షలను ప్రోత్సాహకంగా అందించాం. బ్రాహ్మణుల సంక్షేమం, స్వావలంబన కోసం రూ.50 కోట్లతో సీడ్ కాపిటల్ లో ప్రత్యేకంగా ఒక సహకార పరపతి సంఘం ఏర్పాటు చేశాం. పేద బ్రాహ్మణులకు ఇళ్లస్థలాలు, ఇళ్లు కేటాయిస్తాం. విదేశీవిద్య పథకాన్ని పునరుద్ధరించి ఉన్నత విద్యాభ్యాసానికి అవకాశం కల్పిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## కబ్జాల నుంచి వక్ఫ్ ఆస్తులను విడిపిస్తాం

నారా లోకేష్ హామీ



టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి నేతలు కబ్జా చేసి వక్ఫ్ ఆస్తులన్నీ స్వాధీనం చేసుకుని వక్ఫ్ బోర్డుకు అప్పగిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం కడప రెండవ గాంధీ విగ్రహం వద్ద ముస్లిం సామాజికవర్గీయులు యువనేతను లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వైసీపీ పాలనలో మైనారిటీలు పూర్తిగా మోసపోయారు. గత ప్రభుత్వంలో మైనారిటీలకు అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ రద్దు చేశారు. టీడీపీ హయాంలో రూ.27కోట్లతో హజ్ హౌస్ నిర్మిస్తే, దానిని నాలుగేళ్లుగా పాడుబెట్టారు. రఖీబ్ షా వలీ దర్గా ఆస్తులను బలవంతంగా కబ్జా చేశారు. దండు ఈద్గా వద్దనున్న చారిత్రాత్మక శ్మశాన స్థలాన్ని ఇతరులకు కట్టబెట్టారు. కడప నడిబొడ్డున 4 శతాబ్దాలుగా ఉన్న దర్గా వద్ద దౌర్జన్యంగా మరుగుదొడ్లు నిర్మించారు. గుర్రాలగడ్డ-రవీంద్రనగర్ ను అనుసంధానం చేసే బుగ్గవంక బ్రిడ్జి నిర్మాణాన్ని నిలిపేశారు. వక్ఫ్ బోర్డు స్థలాలకు రక్షణ కరువైంది. ముస్లిం ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే రుణాలు నిలిపేశారు. దుల్హన్ పథకానికి అర్థం లేని షరతులు విధించి లబ్ధిదారులను మోసం చేశారు. మైనారిటీలకు విదేశీవిద్య పథకాన్ని నిర్వీర్యం చేశారు. మీరు అధికారంలోకి వచ్చాక మైనారిటీల సమస్యల్ని పరిష్కరించాలి. మైనారిటీలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో మైనారిటీల మానప్రాణాలతో పాటు ఆస్తులకు రక్షణ లేకుండాపోయింది. గత నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా వేలకోట్ల రూపాయల మైనారిటీల ఆస్తులను వైసిపినేతలు కబ్జా చేశారు. నర్సరావుపేటలో మసీదు ఆస్తులను కబ్జాను అడ్డుకున్న ఇబ్రహీంను వైసిపి గూండాలు దారుణంగా నరికి చంపారు. మైనారిటీలపై ఇదివరకెన్నడూ లేనివిధంగా అఘాయిత్యాలు జరుగుతున్నా కడపకు చెందిన మైనారిటీ మంత్రి నోరు మెదపడం లేదు. గత నాలుగేళ్లలో రూ.5,355 కోట్ల సబ్ ప్లాన్ నిధులను జగన్ ప్రభుత్వం దారి మళ్లించింది. మైనారిటీల కోసం గతంలో అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. దామాషా పద్ధతిన మైనారిటీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.



## కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం వేగవంతం చేస్తాం

నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చాక కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని వేగవంతం చేసి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం కడప చెన్నూరు బస్టాండు వద్ద యూత్ సొసైటీ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కడప జిల్లా యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. మా ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతను ఆదుకోవాలి. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి రూ.5వేలు ఇప్పించాలి. యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు స్కాలర్ షిప్ లు సకాలంలో అందడం లేదు. ఉన్నత విద్యకు ఫీజు రీఎంబర్స్ మెంట్ విధానాన్ని కొనసాగించాలి. విదేశీవిద్య నిబంధనలను సరళతరం చేసి ఎక్కువమందికి అవకాశం కల్పించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ముఖ్యంగా కడప జిల్లా యువతకు తీరని ద్రోహం చేశారు. కడప స్టీల్ ప్లాంట్ కు రెండుసార్లు శిలాఫలకాలు వేసిన జగన్... ఆ పనులను అడుగు కూడా ముందుకు కదల్చలేదు. అధికారంలోకి వచ్చాక ఒక్క జాబ్ క్యాలండర్ గానీ, ఉద్యోగం కానీ లేదు. జగన్మోహన్ రెడ్డి జె-ట్యాక్స్ వేధింపుల కారణంగా రాష్ట్రంలోని పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. చంద్రబాబునాయుడు మహానాడులో ప్రకటించిన విధంగా పెద్దఎత్తున పరిశ్రమలను రప్పించి ప్రైవేటురంగంలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగం వచ్చేవరకు ప్రతినిరుద్యోగికి రూ.3వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తాం. నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటుచేస్తాం. జిఓ నెం.77ని రద్దుచేసి పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ విధానాన్ని పునరుద్ధరిస్తాం. విదేశీవిద్యకు అనవసరమైన నిబంధనలను తొలగించి గతంలో మాదిరిగా పెద్దఎత్తున పేదవిద్యార్థులకు అవకాశం కల్పిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. .





చైతన్యరథం

# అర్బన్ మీ సేవ ఉద్యోగుల సేవలు వినియోగించుకుంటాం

## నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే అర్బన్ మీ సేవ ఉద్యోగుల సేవలను గతంలో మాదిరి మరింత సమర్థవంతంగా వినియోగించుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం కడప రామకృష్ణ కాలేజి వద్ద అర్బన్ మీ సేవ ఉద్యోగులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. ప్రజలకు మెరుగైన పౌరసేవలు అందించేందుకు 2003లో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ సేవ వ్యవస్థను ఏర్పాటుచేశారు. కాలక్రమేణా ముఖ్యమంత్రులు మారినా దీనిని మీ సేవగా మార్చుచేసి విజయవంతంగా నడిపారే తప్ప ఎటువంటి ఇబ్బందులు పెట్టలేదు. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి అధికారంలోకి వచ్చాక మీ-సేవల ద్వారా వచ్చే ఆదాయాన్ని తీసుకుంటూ, మీ-సేవల్లో పనిచేసే సిబ్బందిని మాత్రం రోడ్డున పడేశారు. మీ సేవ కాంట్రాక్ట్ సిబ్బందికి దాదాపు 12నెలలుగా జీతాలు ఇవ్వకపోగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 171 గవర్నమెంట్ అర్బన్ మీ సేవ కేంద్రాలను ఎటువంటి నోటీసు లేకుండానే స్వాధీనం చేసుకొని మాకు తీవ్ర అన్యాయం చేశారు. మీ సేవల్లో తమకున్న 17సంవత్సరాల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని మా సేవలను ఉపయోగించుకోవాలని మూడేళ్లుగా మంత్రులు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేసినా ఎటువంటి ప్రయోజనం లేదు. మానవతా దృక్పథంతో అర్బన్ మీ సేవ ఉద్యోగులకు న్యాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. మాటతప్పి మడమతిప్పడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా అన్నిరకాల ప్రభుత్వ, కాంట్రాక్ట్ ఉద్యోగులకు తీరని అన్యాయం చేశారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో 2014కు ఐదేళ్ల సర్వీసు పూర్తిచేసిన కాంట్రాక్టర్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని కొత్త డ్రామా మొదలుపెట్టారు. గత ఎన్నికల సమయంలో కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తానన్న దారుణంగా మోసగించారు. ప్రజలకు మెరుగైన పౌరసేవలందించేందుకు ఉద్దేశించిన మీ సేవ వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లతో అర్బన్ మీ సేవ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు టిడిపి మద్దతు ఇస్తుంది అని వారికి హామీ ఇచ్చారు.

# స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పిస్తాం

## ఆర్యవైశ్యులకు నారా లోకేష్ హామీ

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం కడప గోకుల్ సర్కిల్ లో ఆర్యవైశ్య సామాజికవర్గ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆర్యవైశ్యుల్లో చాలా మంది నిరుపేదలున్నారు. వారికి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి. అర్హత ఉన్న పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి. వ్యాపార సముదాయాలకు పెట్టే బోర్డులపై మోయలేనివిధంగా పన్నులు వేస్తున్నారు. గతంలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్య కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారు. కడప పట్టణంలో ఎలాంటి ఫ్యాక్టరీలు, పరిశ్రమలు లేక యువతకు ఉపాధి దొరకడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. వైసిపి అధికారంలోకి వచ్చాక అమలుచేస్తున్న జె-ట్యాక్స్ విధానాల కారణంగా ఆర్యవైశ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రకరకాల పన్నులతో వ్యాపారులను వేధింపులకు గురిచేస్తున్నారు. వైసిపి ప్రభుత్వం అక్రమాలను ప్రశ్నించిన వ్యాపార ప్రముఖులపై దాడులు, హత్యలకు పాల్పడుతున్నారు. ఒంగోలులో సుబ్బారావు గుప్తాపై గంజాయి కేసు బనాయించి జైలులో పెట్టారు. నంద్యాల మండీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరువీధి వెంకటసుబ్బయ్య కిరాతకంగా చంపిన రౌడీలు దర్జాగా రోడ్లపై తిరుగుతున్నారు. అనవసరమైన పన్నుల భారాన్ని తగ్గించి వ్యాపారాలను ప్రోత్సహిస్తాం. అర్హులైన పేదవ్యాపారులకు ఇళ్ల స్థలాలుకేటాయిస్తాం. ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించి, చిరువ్యాపారులకు సబ్సిడీరుణాలు అందజేస్తాం. ఆర్యవైశ్యులకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.





# ఇసుకను అందరికీ అందుబాటులోకి తెస్తాం

## నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక వెంటనే ఇసుక విధానాన్ని సరళీకరించి ఇసుకను అందుబాటులోకి తెస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం కడప అప్సర సర్కిల్ లో భవననిర్మాణ కార్మికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై యువనేత లోకేష్ కు వినతిపత్రం సమర్పించారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై చర్చించుకోవడానికి స్థలం కేటాయించి, కమ్యూనిటీ హాలు నిర్మించాలి. భవన నిర్మాణ కార్మికులకు గృహ వసతి కల్పించి ప్రత్యేక కాలనీలు నిర్మించాలి. గుర్తింపు పొంది, 60ఏళ్లు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికునికి నెలకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలి. గుర్తింపుకార్డు పొందిన కార్మికునికి ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10లక్షలు ఆర్థిక సాయం చేయాలి. పనిప్రదేశంలో ప్రమాదానికి గురై అంగవైకల్యం ఏర్పడిన కార్మికునికి రూ.10లక్షలు ఆర్థిక సాయం అందించాలి. పని ప్రదేశంలో మరణించిన గుర్తింపు లేని కార్మికునికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేయాలి. ఇసుక, కంకర, రాయి, గ్రానైట్, మట్టికి రాయల్టీ తగ్గించాలని కోరుతున్నాం. ఇసుకను అందుబాటులోకి తెచ్చి భవన నిర్మాణ కార్మికులకు పూర్తిస్థాయిలో పనులు కల్పించాలి. కడప నగరంలో భవన నిర్మాణ కార్మికులు, పేదల కోసం అన్న క్యాంటీన్లను ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధనదాహం భవన నిర్మాణ కార్మికులకు శాపంగా మారింది. స్థానికంగా లభించే ఇసుకను పొరుగు రాష్ట్రాలకు తరలిస్తుండటంతో ఇసుక అందుబాటులో లేక నిర్మాణపనులు ఆగిపోవడం దురదృష్టకరం. ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలోని ఇసుక మాఫియా గత నాలుగేళ్లుగా రూ.10వేల కోట్లు దోచుకుంది. 40లక్షలమంది భవన నిర్మాణ కార్మికులను రక్తమాంసాలను ఫణంగా పెట్టి జగన్ అక్రమ సంపాదనకు తెరలేపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి రూ.2వేల కోట్లను కూడా జగన్ ప్రభుత్వం దొంగిలించింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని పునరుద్ధరించి, ఆర్థిక సాయాన్ని అందిస్తాం. చంద్రన్న బీమా పథకాన్ని పునరుద్ధరించి భవన నిర్మాణ కార్మికులకు బీమా సౌకర్యం కల్పిస్తాం. అన్నాక్యాంటీన్లను ఏర్పాటుచేసి కార్మికులు, పేదల ఆకలి తీరుస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# అకాలవర్షాలతో నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి: టిడిపి అగ్రికల్చర్ స్టీరింగ్ కమిటీ డిమాండ్



16 వ తేదీ నుంచి 24వ తేదీ వరకు 250 నుంచి 300కుటుంబాలకు ఒక సమాచారసేకరణ కేంద్రం ఏర్పాటుచేసి, పంటషనష్టం వివరాలు సేకరిస్తుందని, 26వ తేదీన కలెక్టరేట్ల వద్ద రైతులతో కలిసి కార్యక్రమాలు చేపడతామని స్టీరింగ్ కమిటీసభ్యులు తెలిపారు.

ధాన్యం కొనుగోళ్ల పేరుతో ప్రభుత్వం వేలకోట్లు దోచేసింది. రైతులకు న్యాయం చేసే వరకు ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. " ఈప్రభుత్వం ఏవిధంగా రైతుల గొంతుకోస్తుందో రాష్ట్రప్రజలకు తెలియాలి. మాం డూస్ తుఫాన్ ప్రభావంతో ఏప్రియల్ . మేనెలల్లో ఉభయగోదావరి జిల్లాల్లోని రైతులకు తీవ్రమైన నష్టంవాటిల్లింది. కష్టాలపాలై నిండామునిగిన రైతుల్ని జగన్మోహన్ రెడ్డిగానీ, ఆయన ప్రభుత్వంగానీ పట్టించుకోలేదు. వ్యవసాయమంత్రులు ఎవరూ రైతులముఖంకూడా చూడలేదు. రైతుఆత్మహత్యల్లో జనాభాపరంగా రాష్ట్రం తొలిస్థానంలోనిలవడానికి ప్రధానకారణం జగన్మోహన్ రెడ్డి నిర్లక్షవైఖరే. ఇటీవల కురిసిన అకాలవర్షాలకు తడిచిన ధాన్యం మొత్తాన్ని రైతులవద్ద నుంచి గిట్టుబాటుధరకు తామే కొంటున్నట్టు ప్రభుత్వంచెప్పింది. తడిచిన, రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని టీడీపీ తొలినుంచి డిమాండ్ చేస్తోంది. ఉభయ గోదావరిజిల్లాల్లో ధాన్యంకొనుగోళ్లలో రైతులకు జరిగిన అన్యాయంపై తాముకూడా వివరాలు సేకరిస్తున్నాం. ధాన్యంకొనుగోళ్లముసుగులో ప్రభుత్వం రైతులనుంచి పదిశాతం అదనంగా ధాన్యాన్ని సేకరిస్తోంది. రైస్ మిల్లర్లు కూడా తడిచింది, రంగు మారిందనే వంకతో అదనంగా ధాన్యం సేకరిస్తోంది. అసలే తీవ్రంగా నష్టపోయిన రైతుల్ని ఈవిధంగా దోచుకోవడం చాలాచాలా దారుణం. టీడీపీ స్టీరిం గ్ కమిటీసభ్యులు, రైతుకమిటీ విభాగాలు రైతులకు వాస్తవంగా జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలుసేకరించి కలెక్టర్లకు అందిస్తారు. దానిపై ప్రభుత్వం స్పం దించి, అన్నదాతలకు న్యాయం చేయాల్సిందే. చేసేవరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టం. రైతులకురావాల్సిన దాన్ని ముక్కుపిండి అయినా వసూలుచేస్తాం. దగాపడినరైతులకు తమప్రభుత్వం వచ్చాక తప్పకుండా న్యాయంచేస్తుంది. రబీ, ఖరీఫ్ సీజన్లకు కలిపి తెలంగాణప్రభుత్వం కోటి18లక్షలటన్నుల ధాన్యంసేకరణ చేపడితే, జగన్ ప్రభుత్వం మొత్తంకలిపి 49లక్షలటన్నులసేకరణకే పరిమితమైంది. ఇది ఎంతదుర్మార్గమో ప్రత్యేకంగా చెప్పాలా? వ్యవసాయ శాఖను మూసేసి, రైతులకోసం బటన్ నొక్కుతాను అని ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గుచేటు. గిట్టుబాటుధర అనేది రైతులహక్కు అదికేంద్రప్రభుత్వం కల్పించింది. దానిపై రాష్ట్రరైతాం గం వారిహక్కులకోసం పోరాడాలి. కమిషన్ ఫర్ అగ్రికల్చర్ కాస్ట్ అండ్ ప్రైసెస్ (సీ.ఏ.సీ.పీ) విభాగం ఇచ్చిన మద్ధతు ధర కాకుండా రాష్ట్రంలోని ధాన్యం రైతులకు ఈ ప్రభుత్వం క్వింటాల్ కు రూ.213వ వరకు నష్టంచేకూరుస్తోంది అని చెప్పింది. సీ.ఏ.సీ.పీ విభాగం అలాచెబితే, స్వయంగా వైసీపీఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ క్వింటాల్ కు రూ.200 వరకు దోచుకుం టున్నారని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై వైసీపీప్రభుత్వం నిజంగా సిగ్గుతో తలదించుకోవాలి. ఈ నాలుగేళ్లలో ధాన్యంకొనుగోళ్లపేరుతో ఈ ప్రభుత్వం కొన్ని వేలకోట్లు కాజేసింది. గోనెసంచులపేరుతో, హామాలీలు, రవాణాపేరుతో కేంద్రప్రభు త్వం ఇచ్చిన సొమ్మని ఎవరుమింగేశారో కూడా జగన్ ప్రభుత్వంసమాధానం చెప్పాలి.

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ధాన్యంసేకరణ విధానం రైతుల్ని అవమానించేలా ఉందని మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు విమర్శించారు. " జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ధాన్యంసేకరణ విధానం రైతుల్ని అవమానించేలా ఉంది. ఈ విధానాన్ని తెలుగుదేశం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ విధానంలో ధాన్యంసేకరణ వల్ల రైతులకు ఎలాంటి న్యాయం జరగడం లేదు. జగన్ ప్రభుత్వం వచ్చాక రైతులకు ఒక్క పరికరంగానీ, ఇతరత్రాయంత్రాలు, ట్రాక్టర్లు గానీ ఇచ్చిందిలేదు. వ్యవసాయంలో యాంత్రీకరణకోసం కేంద్రప్రభుత్వమిచ్చిన నిధుల్ని జగన్ ప్రభుత్వంపూర్తిగా పక్కదారి పట్టించింది. పండించిన పంటఉత్ప త్తుల్ని అమ్ముకోవడానికికూడా రైతులు నానాయాతన పడుతున్నారు. జగన్, అతనిప్రభుత్వం ముందస్తుచర్యలు తీసుకోనందునే రైతులపంటలు నీళ్ల పాలు అయ్యాయి. ప్రభుత్వం తక్షణమే ధాన్యంకొనుగోళ్లు చేపట్టాలని, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు న్యాయంచేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు గారు 6 రోజులు ఉభయగోదావరిజిల్లాల్లో పర్యటించి, అక్కడేమకాంవేస్తే ప్రభుత్వం కాస్త కదిలింది. రైతులకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో న్యాయంజరగలేదు. ఉభయ గోదావరి జిల్లాల్లో 35లక్షలటన్నులధాన్యం పండితే, ఈప్రభుత్వం ఇప్పటికి రబీ లో కేవలం 14లక్షలటన్నులు మాత్రమే కొనడంజరిగింది. ఇంకా చాలాధాన్యం రైతులవద్దనే ఉంది. దానిగురించి ఈప్రభుత్వం ఆలోచించడంలేదు. కొన్నధాన్యా నికి కూడా రైతులకు చెల్లించాల్సిన హామాలీఛార్జీలు, రవాణాఛార్జీలుచెల్లించలేదు. రైతులవద్ద ఒక్కగింజకూడా లేకుండా మొత్తంధాన్యం కొనాలన్నదే తమడిమాం డ్. రేపు టీడీపీప్రభుత్వం వచ్చాక ఉభయగోదావరి జిల్లాలరైతులకు తప్పకుండా న్యాయంచేస్తామని ఇప్పటికే చంద్రబాబుగారు హామీఇచ్చారు. 4 సంవత్సరాల్లో ధాన్యంసేకరణకు సంబంధించి, కేంద్రంనిర్ణయించిన రవాణాఖర్చు, హామాలీల కూలీ ఏదీకూడా జగన్ ప్రభుత్వం రైతులకుఇవ్వలేదు. 4ఏళ్లుగా కేంద్రంనుంచి వచ్చేసొమ్మంతా జగన్ జేబులోకి వెళ్తోందిగానీ, ప్రజలకు అందడంలేదు. ఇప్పటికై నా 4ఏళ్లుగా కేంద్రం రాష్ట్రంలోని రైతులకిచ్చిన సొమ్ముని పూర్తిగా వారికే చెల్లించా లని జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

టీడీపీ రైతుస్టీరింగ్ కమిటీ ఈనెల16 నుంచి 24వరకు గ్రామాలలో పర్యటించి రైతులతో మాట్లాడి, వారికష్టాలు, బాధలు తెలుసుకొని, పంటనష్టం అంచనాలు తయారు చేస్తుందని టీడీపీ రైతువిభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. " రాష్ట్రంలో నడుస్తున్న రైతువ్యతిరేక ప్రభుత్వ విధానాలు, ముఖ్యమంత్రి దోపిడీ రైతులకు శాపంగామారిందనే చెప్పాలి. రైతులగురించి వ్యవసాయం గురించి ముఖ్యమంత్రి వీసమెత్తుకూడా ఆలోచించడంలేదు. ధవళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలో ముందస్తు రబీ సాగుకివెళ్లి ధాన్యంపండించిన రైతులు తీవ్రకష్టాలపాలయ్యారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని రైతాంగం మొత్తానికి పంటచేతికి అందేసమయంలో తీవ్రనష్టం వాటిల్లింది. ఇటీవల కురిసిన అకాలవర్షాలతో నష్టపోయిన రైతుల్ని ఆదుకోవడానికి చంద్రబాబుగారు ముందడుగు వేశారు. దానికోసం పార్టీ శ్రేణుల్ని సన్నద్ధంచేశారు. వరిరైతులకు ఎకరాకు రూ.25వేలు, మొక్కజొన్న రైతులకు ఎకరాకు రూ.25 వేలు, వాణిజ్యపంటలకు ఎకరాకు రూ.50 వేలు పరిహారం ఇవ్వాలని ఇప్పటికే తాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాం. మిరప, అరటి, ఇతర వాణిజ్య పంటలకు ఇప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ వర్తించదు. నష్టపరిహారమే ఇవ్వాలి. కొన డానికి వీలులేని ధాన్యాన్ని ప్రభుత్వమేనేరుగాకొని ఎలాంటి నిబంధనలులేకుండా రైతులకు వెంటనే డబ్బులు ఇవ్వాలని కూడా టీడీపీ రైతువిభాగం తరుపున డిమాండ్ చేశాము. రైతువ్యతిరేకి, రైతుద్రోహి అయిన జగన్మోహన్ రెడ్డి పాలనలో ధాన్యం అమ్ముకోవ డానికి రైతులే ముందుగా మిల్లర్లకు డబ్బులుచెల్లించాల్సిన దుస్థితి. 11వతేదీన తాడేపల్లిగూడెంలో ఉభయగోదావరి జిల్లాల్లోని టీడీపీ నాయకత్వం రైతులు, రైతు సంఘాలు, వాటినేతలతో సమావేశం నిర్వహించనుంది. 14వతేదీనుంచి నియోజకవర్గాలవారీగా రైతులకు జరిగినష్టం, ధాన్యంసేకరణలో ప్రభుత్వం అనుసరిస్తున్నదోపిడీ విధానాలపై వివరాలుసేకరిస్తాం. ప్రధానంగా అన్ని గ్రామాలలో ప్రతిరైతుని కలిసి మాట్లాడతాం. 16 నుంచి 24వ తేదీవరకు అన్నిగ్రామాల్లో పర్యటించి 250 నుంచి 300కుటుంబాలకు ఒక సమాచారసేకరణ కేంద్రం ఏర్పాటుచేసి, వివరాలు సేకరిస్తాం. 26వ తేదీన కలెక్టరేట్ల వద్ద రైతులతో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తాం. ధాన్యంసేకరణ ముసుగులో రైతులనుంచి రైస్ మిల్లులయాజమాన్యాలు అదనంగా సేకరించిన ధాన్యానికి డబ్బులు తిరిగిచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడితెస్తాం. బాధ్యతలేని జగన్ ప్రభుత్వాన్ని సవాల్ చేస్తూ, రాబోయేకాలంలో రైతుకి కష్టమొస్తే తెలుగుదేశంపార్టీ ఏవిధంగా స్పందిస్తుందో తెలియచేసేలా, సమాంతరప్రభుత్వం నడుస్తుందా అనేలా టీడీపీ రైతు విభాగం పనిచేస్తుందని చెబుతున్నాం.

" జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యధోరణి కౌలురైతులకు శాపంగామారింది. నష్టపోయిన రైతుల్నిఆదుకోవడానికి చంద్రబాబు ముందడుగు వేస్తే, జగన్ ఇప్పటికీ వారిముఖం చూడలేదని మాజీ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. " రాష్ట్రరైతాంగంపై జగన్మోహన్ రెడ్డి చూపుతున్న నిర్లక్ష్యధోరణి కౌలురైతులు పూ ర్తిగా వ్యవసాయానికి స్వస్తిపలకాలనే నిర్ణయానికి వచ్చేలాచేసింది. తేమశాతాన్ని ఆర్బీకే ల్లో పరిశీలించడం, రైస్ మిల్లులకు ధాన్యంవెళ్లాక బస్తాకు అదేతేమశాతం పేరుతో బస్తాకు రూ.200నుంచి రూ.400వరకు కోతపెట్టడం జరుగుతోంది. దీనివ ల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులుపడ్డారు. కౌలురైతులు ఇప్పటికే వ్యవసాయానికి స్వస్తిచెప్పి, ఉపాధికోసం హైదరాబాద్ వంటి నగరాలకు వలసపోతున్నారు. ఇటీ వల కురిసిన అకాలవర్షాలకంటే ప్రభుత్వనిర్లక్ష్యం వల్లే రైతులు ఎక్కువగా నష్టపో యారు. ప్రతిపక్షనేత రైతులవద్దకు వెళ్లి, వారితో మాట్లాడినా ముఖ్యమంత్రిలో నేటికీచలనంలేదు. మంత్రులేమో చుట్టపు చూపుగా రైతులవద్దకెళ్లి వచ్చేశారు. వ్యవసాయం గెలవాలి.. రైతు కలకాలం నిలవాలన్న లక్ష్యంతోనే చంద్రబాబుగారు టీడీపీ ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీవేశారు. ఆ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు జరిగినసష్టం, వారికి ఎదురవుతున్న మోసాలను ప్రజలకు తెలియ చేస్తుంది. జగన్మోహన్ రెడ్డి నేడు రైతులకు న్యాయంచేయకుంటే, రేపు టీడీపీప్రభు త్వం వచ్చాక చంద్రబాబుగారు న్యాయంచేస్తారు. ఉభయగోదావరి జిల్లాల్లోని రైతు ల్ని ఆదుకోవడానికి ముందడుగువేసి, చొరవచూపిన చంద్రబాబుగారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం."

ధాన్యంకొనుగోళ్లకు సంబంధించి కేంద్రం రైతులకుచెల్లించమని ఇచ్చిన రవాణా, హమాలీఛార్జీలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కారుకూతలు కూయడంమాని మంత్రికారుమూరి రైతుల బకాయిలపై స్పందించాలని మాజీ శాసనసభ్యులు కూన రవికుమార్ అన్నారు. "రైతులకు చెల్లించాల్సిన సొమ్ము ఏమైందో పంట పండించడానికి అప్పులుచేయడం చూశాం..కానీ జగన్ పాలనలో పంట ఉత్ప త్తుల్ని అమ్ముకోవడానికి కూడా రైతులు అప్పులుచేయాల్సిన దుస్థితి. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలప్రకారం ఆయారాష్ట్రప్రభుత్వాలే ధాన్యంసేకరణ చేయాలి.

# గన్నవరంలో వైసీపీ ఆగడాలను ఎండగట్టేందుకు టీడీపీ బృందం పర్యటన

## - కింజారాపు అచ్చెన్నాయుడు



వైసీపీ ప్రలోభాలకు లొంగకుండా ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రశ్నిస్తున్న కృష్ణా జిల్లా గన్నవరం తెలుగుదేశం పార్టీ నాయకులు జాస్తి వెంకటేశ్వరరావుగారి ఆస్తులను ధ్వంసం చేయడం దుర్మార్గం. వల్లభనేని వంశీ ఆగడాలను ఎండగట్టేందుకు మాజీ ఎంపీ శ్రీ కొణకళ్ల నారాయణరావు ఆధ్వర్యంలో బృందం గన్నవరంలో పర్యటిస్తుంది. ఈ బృందంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ బోడె ప్రసాద్, నియోజకవర్గ టీడీపీ నాయకులు దొంతు చిన్న, చిరుమామిళ్ల సూర్యనారాయణ, దయాల రాజేశ్వరరావు, ఏ.రామకృష్ణారెడ్డి, గూడవల్లి నరసయ్య, గుజ్జర్లపూడి బాబూరావు, కోనేరు నాని, గూడపాటి లక్ష్మీనారాయణ, జూపల్లి సురేష్ లు ఉంటారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజారాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

# ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్

## నిరుద్యోగులకు నారా లోకేష్ హామీ




టిడిపి అధికారంలోకి రాగానే ప్రతిఏటా ఖాళీగా ఉన్న ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం కడప కృష్ణదేవరాయ సర్కిల్ లో నిరుద్యోగ యువకులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. టీడీపీ పాలనలో గ్రూపు, పోలీస్, టీచర్ ఉద్యోగాలు పెద్దఎత్తున భర్తీ చేశారు. ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం ద్వారా ఉచిత కోచింగ్ ఇప్పించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఇవేమీ కనిపించడం లేదు. జాబ్ క్యాలెండర్ ద్వారా 2.30లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని 25లక్షల యువతను మోసం చేశారు. కడప స్టీల్ ప్లాంట్ కు రెండు సార్లు శంకుస్థాపన చేసి కలగానే మిగిల్చారు. మీరు అధికారంలోకి వచ్చాక యువతను ఆదుకోవాలి. నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు ఇప్పించి న్యాయం చేయాలని కోరుతున్నామని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. బద్దాలు, మోసం, వంచనకు ప్రతిరూపం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. ఎన్నికల సమయంలో ప్రతిఏటా జాబ్ క్యాలెండర్, 2.3లక్షల ఉద్యోగాలిస్తానని చెప్పి మోసగించారు. జగన్ నిర్వాకం కారణంగా తీవ్ర నిరాశ,నిస్పృహలకు గురైన 470మంది యువతీయువకులు ఆత్మహత్యలుచేసుకున్నారు. నిరుద్యోగ యువతను గంజాయి, మత్తుపదార్థాలకు బానిసలుగా మార్చి, వారి రక్తమాంసాలతో వ్యాపారం చేస్తున్నారు. యువగళం పథకం కింద నిరుద్యోగ యువతకు రూ.3వేల రూపాయల భృతి కల్పిస్తాం. ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున పరిశ్రమలను రప్పించి 20లక్షల ఉద్యోగావకాశాలు కల్పిస్తాం. గతంలో మాదిరిగా నిరుద్యోగులకు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు, స్టడీసర్కిళ్లు ఏర్పాటుచేస్తాం. కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టి కడప జిల్లాలో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాం. మీకోసం పనిచేసే చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు మీవంతు సహకారం అందించండని లోకేష్ వారికి విజ్ఞప్తి చేశారు.



# అడ్డగోలు పన్నుల విధానాన్ని సమీక్షిస్తాం

## నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అడ్డగోలు పన్నుల విధానాన్ని సమీక్షించి, అనవసరమైన పన్నులు తొలగిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం కడప నగరం శంకరాపురం వాసులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా డివిజన్ లో యూజీడీ పనులు 16ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్నాయి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో అన్ని సందుల్లో మురుగునీరు పారుతోంది. సీసీరోడ్లు పూర్తిస్థాయిలో నిర్మించలేదు. డివిజన్ లో తరచుగా కరెంటు కోతలున్నాయి. కాలంతో సంబంధం లేకుండా మంచినీరు రెండు రోజులకు ఒకసారి వస్తున్నాయి. వీధిలైట్ల నిర్వహణ సరిగా లేదు. మా డివిజన్ లో మురుగునీటి వల్ల దోమల బెడద ఎక్కువగా ఉంది. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలి అనివారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పన్నుల బాదుడుపై ఉన్న శ్రద్ధ సౌకర్యాల కల్పనపైలేదు. జగన్ అధికారంలోకి వచ్చాక కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, ఇతర స్థానిక సంస్థలన్నీ నిర్వీర్యంగా మారాయి. కడపవంటి ప్రముఖ నగరాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా కార్పొరేషన్ వద్ద నిధుల్లేవు. టిడిపి హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 25వేల కి.మీ. సిసి రోడ్లు, 30లక్షల ఎల్ ఇడి లైట్లు వేశాం. మళ్లీ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కడప నగరంలో సిసి రోడ్లు, మెరుగైన డ్రైనేజి వ్యవస్థ, ఎల్ ఇడి వీధిదీపాలు ఏర్పాటు చేస్తాం. వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి అందజేస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# కడప లో డ్రెయినేజి సమస్యకు శాశ్వత పరిష్కారం

## నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కడప నగరంలో డ్రైనేజి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం కడప ఎన్టీఆర్ సర్కిల్ సర్కిల్ లో కొండయ్యపల్లికి చెందిన ప్రముఖులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 6వ డివిజన్ లో కేసీ కెనాల్ పై అక్రమ కట్టడాలను అరికట్టి రోడ్డును విస్తరించాలి. డ్రైనేజీ సమస్య అత్యధికంగా ఉంది, పరిష్కరించాలి. మా డివిజన్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద పేదలకు అన్న క్యాంటీన్ నిర్మించాలి. మా ప్రాంతంలో అర్హులకు పెన్షన్లు రావడం లేదు. మీకు అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ పెన్షన్లు ఇవ్వాలి. ఓల్డేజ్ హెూమ్ నిర్మించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చాక వైసిపి నాయకులు అడ్డగోలు కబ్జా పర్వానికి తెరలేపారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కడప నగరంలో బుగ్గవంకను ఆక్రమించి థియేటర్ నిర్మించారు. వైసిపి అధికారంలోకి వచ్చాక కుంటిసాకులతో రాష్ట్రవ్యాప్తంగా 6లక్షల పెన్షన్లను తొలగించారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేస్తాం. కడపలో వృద్ధాశ్రమాన్ని నిర్మిస్తాం. లక్షలాదిమంది పేదల ఆకలితీర్చిన అన్నా క్యాంటీన్లను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రారంభిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# ఆదాయం మిన్న.. సంక్షేమం సున్నా

## 4. అప్పుల తిప్పలు - వడ్డీల ఊబిలో రాష్ట్రం




దేశంలో అప్పు భారం అధికంగా ఉన్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండటం జగన్ రెడ్డి దివాలకోరు ఆర్థిక విధానాలకు నిదర్శనం. ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతున్నాయి. అధిక వడ్డీలకు అప్పులు చేస్తూ ప్రజలపై పన్నుల భారం మరింత పెంచుతున్నారు. పెంచుతున్న పన్నులు, పెరిగిన ధరల వల్ల పేద, మధ్య తరగతి బ్రతుకులు తలకిందులవుతున్నాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని ప్రభుత్వాలు కలిపి చేసిన అప్పుల కంటే జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అప్పు రెట్టింపుగా ఉంది. చంద్రబాబు ప్రభుత్వం కన్నా జగన్ రెడ్డి ప్రభుత్వానికి రెవెన్యూ రాబడులు కూడా ఎక్కువ. అప్పులు ఎక్కువ చేసినా, రెవెన్యూ వసూళ్లు ఎక్కువగా ఉన్నా ఏపీలో అభివృద్ధి మాత్రం శూన్యం. తక్కువ అప్పు చేసిన పొరుగు రాష్ట్రాలు అభివృద్ధిలో ఏపీ కన్నా ముందున్నాయి. లూటీ కోసమే మితిమీరిన అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని వడ్డీల ఊబిలోకి నెట్టారు. 2018 నాటికి వడ్డీ చెల్లింపుల భారం రూ.18 వేల కోట్లు కాగా, అది రూ.50 వేల కోట్లకు పెంచే విధంగా మితిమీరిన అప్పులు చేశారు.

| వివరాలు | రూ. కోట్లలో |
|---|---|
| మార్చి 31, 2019 నాటికి ఉన్న అప్పులు (శ్వేతపత్రం 10.07.2019 ప్రకారం) | 3,62,375 |
| 2019 ఏప్రిల్ నుండి 2023 మార్చి వరకు అప్పులు | 6,72,510 |
| 2023 ఏప్రిల్ నుండి మే వరకు అప్పు | 13,500 |
| 4 ఏళ్లలో జగన్ రెడ్డి ఒక్కడే చేసిన అప్పు | 6,86,010 |
| 66 ఏళ్లలో 18 మంది సి.ఎంలు చేసిన అప్పు | 3,62,375 |



# ఆదాయం మిన్న.. సంక్షేమం సున్నా

- సంక్షేమానికి రూ.2 లక్షల కోట్లు పోగా మిగిలిన రూ.4.86 లక్షల కోట్లు ఏమయ్యాయి?
- అభివృద్ధి లేదు, సంక్షేమంపై చంద్రబాబు ప్రభుత్వం చేసిన ఖర్చు కన్నా తక్కువే.
- అయితే పెంచిన అప్పులు, వేసిన పన్నులు, పెంచిన ఛార్జీలు ద్వారా వచ్చిన రూ.9.48 లక్షల కోట్లు ఏమయ్యాయి?
- జగన్ రెడ్డి లూటీ, దుబారాకు బలయ్యాయి. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నది.

## 1. రాష్ట్ర అప్పుల వివరాలు:

| క్ర.స | వివరాలు | రూ.కోట్లలో |
|---|---|---|
| | మార్చి 31, 2019 నాటికి (10.07.2019 నాటి శ్వేతపత్రం ప్రకారం) రాష్ట్ర అప్పులు | 3,62,375 |
| 1 | ఆర్.బి.ఐ నుంచి తీసుకున్న రుణాలు | 2,17,216 |
| 2 | భారత ప్రభుత్వం నుంచి తీసుకున్న రుణాలు | 5,992 |
| 3 | కార్పొరేషన్ రుణాలు(గ్యారెంటీలు) | 92,603 |
| 4 | నాన్ గ్యారెంటీ రుణాలు(మార్ట్ గేజీ) | 94,928 |
| 5 | నేషనల్ సోషల్ సెక్యూరిటీ ఫండ్స్ | 8,945 |
| 6 | సబ్సిడీ బకాయిలు, డిస్కంలకు చెల్లించాల్సినవి | 27,384 |
| 7 | లిక్కర్ బాండ్లు | 8,305 |
| 8 | కాంట్రాక్టర్లకు బిల్లు బకాయిలు | 86,500 |
| 9 | ఉద్యోగుల బకాయిలు | 30,100 |
| 10 | పబ్లిక్ అకౌంట్ ఫండ్స్ నుంచి తీసుకున్నవి | 22,850 |
| 11 | సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ రుణాలు | 31,500 |
| 12 | వివిధ సంస్థల నుంచి తీసుకున్న ఫిక్సుడు డిపిజిట్లు | 11,170 |
| 13 | ఏపీ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ లి. రుణాలు | 10,000 |
| 14 | 14, 15 వ ఆర్థికసంఘం నిధులు | 8,608 |
| 15 | ఏపీ మ్యారిటైం బోర్డు | 5000 |
| 16 | బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి లిక్కర్ లోన్ | 1,400 |
| 17 | డిజాస్టర్ మేనేజ్ మెంట్ ఫండ్స్ | 1,100 |
| 18 | సింకింగ్ ఫండ్ కాంట్రిబ్యూషన్స్ | 2,774 |
| 19 | జెన్–కో, ట్రాన్స్ కో ఉద్యోగుల పీఎఫ్ నిధులు | 3,600 |
| 20 | ఎన్.పి.ఎస్ ఫండ్స్ | 1,338 |
| 21 | గ్యారెంటీ రిడంప్షన్ ఫండ్స్ | 953 |
| 22 | ఈఎస్ఐ నిధులు | 155 |
| 23 | కంటింజన్ట్ ఫండ్స్ | 50 |
| 24 | నాబార్డు లోన్ | 40 |
| 25 | మే, 2023 నాటికి జగన్ రెడ్డి చేసిన అప్పులు | 6,86,010 |
| | **మొత్తం ఏపీ అప్పులు** | **10,48,385** |



# ఆదాయం మిన్న.. సంక్షేమం సున్నా

## 2. సంక్షేమంలో మోసం:

- టిడిపి ప్రభుత్వం ఏడాదికి సరాసరి రూ. 32,800 కోట్లు అప్పు చేయగా జగన్ రెడ్డి మాత్రం ఏడాదికి రూ. 1,71,502 కోట్లు అప్పు చేశారు.
- జగన్ రెడ్డి ప్రభుత్వం నాలుగేళల్లో రూ. 6,86,010 కోట్లు అప్పు తెచ్చి సంక్షేమంపై రూ. 2 లక్షల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. మిగిలిన రూ. 4.86 లక్షల కోట్లు ఎవరి జేబుల్లోకి పోయాయి?
- ప్రభుత్వ గ్యారంటీలు బడ్జెట్ మాన్యువల్ పరిమితి మించిపోయాయి. 90 శాతం నుంచి 180 శాతంకు పెరిగాయి. రెట్టింపు అయ్యాయి.
- ఎఫ్.ఆర్.బి.ఎం నిబంధనలను ఉల్లంఘించారు. వివిధ శాఖలకు అసెంబ్లీ ఆమోదం పొందిన బడ్జెట్ కేటాయింపులను గాలికి వదిలేశారు.
- అసెంబ్లీ గౌరవాన్ని మంటగలిపారు. సహజవనరులను నిలువుదోపిడీ చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసే దుస్థితికి తెచ్చారు.
- అధిక వడ్డీలకు అప్పులు చేస్తూ ప్రజలపై పన్నుల భారం మరింత పెంచుతున్నారు.
- పెంచుతున్న పన్నులు, ధరల పెరుగుదల వల్ల పేద, మధ్య తరగతి బ్రతుకులు తల్లక్రిందులౌతున్నాయి.
- ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా చెల్లించలి దుస్థితి రాష్ట్రంలో నెలకొంది.
- ఉద్యోగులు, పింఛన్ దారులకు కలిపి మొత్తం రూ. 30 వేల కోట్లు బకాయిలు చెల్లించాలి.
- ప్రజల కొనుగోలుశక్తి దారుణంగా పడిపోయింది, పొదుపుశక్తి పూర్తిగా మందగించింది.
- నాలుగేళ్లల్లో చేపట్టిన అభివృద్ధి మచ్చుకైనా లేదు. దేశవిదేశాల్లో ఆంధ్రప్రదేశ్ అప్రదిష్టపాలైంది.
- తన లూటీ, దుబారాతో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి భావితరాల భవిష్యత్ ను సర్వనాశనం చేశారు.
- ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ చేసిన మల్టీ డైమన్షనల్ పావర్టీ ఇండెక్స్ లో ఆంధ్రప్రదేశ్ 20 వ స్థానంలో ఉంది.
- ఆక్స్ ఫామ్ నివేదిక ప్రకారం గినీ అసమానతల్లో 34వ స్థానం నుంచి 43వ స్థానంకు ఎగబాకింది.

## టిడిపి ప్రభుత్వం

| Year | Budget (Rs.in Cr) | Revenue (Rs.in Cr) | Welfare spent | % |
|---|---|---|---|---|
| 2014-15 | 1,11,824 | 86,030 | 49021 | 56.98 |
| 2015-16 | 1,13,049 | 1,11,190 | 54310 | 48.84 |
| 2016-17 | 1,35,688 | 1,32,529 | 68710 | 51.85 |
| 2017-18 | 1,56,999 | 1,37,499 | 61920 | 45.03 |
| 2018-19 | 1,91,063 | 1,48,712 | 44530 | 29.94 |
| **Total** | **7,08,623** | **6,15,960** | **278491** | **45.21** |



# ఆదాయం మిన్న.. సంక్షేమం సున్నా

**వైసీపీ ప్రభుత్వం**

| Year | Budget (Rs.in Cr) | Revenue (Rs.in Cr) | Welfare spent | % |
|---|---|---|---|---|
| 2019-20 | 2,27,974 | 1,55,075 | 42262 | 27.25 |
| 2020-21 | 2,24,789 | 1,73,366 | 50230 | 28.97 |
| 2021-22 | 2,29,779 | 2,09,995 | 44,508 | 21.19 |
| 2022-23 | 2,57,257 | 1,79,827 | 40000 | 22.24 |
| **Total** | **9,39,799** | **7,18,263** | **177000** | **24.64** |

- బటన్ నొక్కుతున్నానని ఎప్పుడూ చెప్పే జగన్ రెడ్డి సంక్షేమ పథకాల్లో కోతలు తప్ప చేసింది సున్న.
- టిడిపి ఐదేళ్ల ఆదాయం కన్నా వైసీపీ నాలుగేళ్ల ఆదాయం రూ.1.2 లక్షల కోట్లు ఎక్కువ. కానీ సంక్షేమానికి 25 శాతం కూడా ఖర్చు చేయలేదు.
- టీడీపీ ప్రభుత్వం సంక్షేమానికి ఖర్చు చేసిన దాని కన్న వైసీపీ ప్రభుత్వం 20.57 శాతం తక్కువ ఖర్చు పెట్టారు.
- ప్రత్యక్ష నగదు బదిలీ (DBT) లో రాష్ట్రం 19 వ ర్యాంకుకు పడిపోయింది.
- రాష్ట్రంలో వీసమెత్తు అభివృద్ధి జాడ కనబడటం లేదు.
- జగన్ రెడ్డి నాలుగేళ్లలో రూ.6,72,511 కోట్లు అప్పు చేసి రాష్ట్ర ప్రజలపై రూ.2 లక్షల తలసరి అప్పు పెంచారు.

**3. జగన్ రెడ్డి దుబారా:**

1. కోర్టు కేసుల కోసం దుబారా ............ రూ.5,000 కోట్లు
2. ప్రభుత్వ భవనాలకు రంగుల కోసం దుబారా ............ రూ.3,000 కోట్లు
3. సలహాదారుల కోసం దుబారా ............ రూ.108 కోట్లు
4. సాక్షి పత్రిక ప్రకటనల కోసం దుబారా............ రూ. 500 కోట్లు
5. జగన్ సొంత ఇంటి కోసం దుబారా............ రూ. 40 కోట్లు
6. వాలంటీర్లకు ఏడాదికి (రూ.1200 కోట్లు) దుబారా ............ రూ. 4,800 కోట్లు
7. ఆవా వాటర్ త్రాగేందుకు దుబారా (రూ.97.2 లక్షలు)............ రూ. 3.88 కోట్లు

**మొత్తం............ రూ. 21,451 కోట్లు**

**4. కాగ్ వ్యాఖ్యానాలు:**

- వైసీపీ ప్రభుత్వం ఆర్థిక నిర్వహణలో దుర్మార్గమైన తప్పులు చేస్తోందని స్వయంగా కాగ్ చెప్పింది. జగన్ రెడ్డి ప్రభుత్వం సమర్పిస్తున్న లెక్కలపై కాగ్ తీవ్ర అభ్యంతరాలు తెలిపింది.
- అసెంబ్లీకి చూపకుండా, చెప్పకుండా లక్షా ఇరవై వేల కోట్లు అప్పు చేసిందని కాగ్ స్వయంగా 22 మార్చితో ముగిసే ఆర్థిక సంవత్సరపు పరిస్థితిని గురించి చెప్పింది.
- దేశ చరిత్రలో క్వాలిఫైడ్ ఒపీనియన్ పేరుతో 2020–21 లో ఆడిట్ సర్టిఫికేట్ ఏపీకి మాత్రమే ఇచ్చారు
- కార్పొరేషన్ అప్పులు తనకు ఇచ్చిన మేరకే చెప్పగలమని....కానీ, కార్పొరేషన్ అప్పుల గురించి పూర్తి సమాచారం ఇవ్వడం లేదని చెప్పింది.



# ఆదాయం మిన్న.. సంక్షేమం సున్నా

- 21-22 లో ఖర్చు చేసిన ప్రతి రూపాయి లో 51 పైసల అప్పు ఉందని కాగ్ చెప్పింది.
- 21-22 అంతంలో 26500 కోట్లు బడ్జెట్ ను ఖర్చు చేయకుండా మురగ బెట్టారు.
- చాలా ప్రభుత్వ సంస్థలు (పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్) ఆడిట్ చేసి రిపోర్టులు ఇవ్వడం లేదని 2022 March కు 97 PSU లలో 14 మాత్రమే ఆడిట్ అయ్యాయని చెప్పింది.
- కేంద్రం ఇచ్చిన నిధులు వేరే వాటికి మళ్లించి ల్యాప్స్ అనే పేరు తో మురగబెట్టినారు. ఇందులో NRM కు ఇచ్చిన నిధులు, సెంటల్ స్కీం లకు ఇచ్చిన కేంద్ర/రాష్ట్ర నిధులు, రాష్ట్ర పథకాలకు సంబంధించిన నిధులు ఉన్నాయి. ఈ విధంగా ఆర్థిక అవకతవకలు పేద వారికి ఎక్కువ నష్టాన్ని కలిగిస్తున్నాయి.

**వృద్ధిరేట్లపై వైసీపీ ప్రభుత్వ అంకెల గారడీ:**

వైసీపీ ప్రభుత్వ హయాం 2019-20 లో వృద్ధిరేటు ఎక్కువగా చూపించుకోవడం కోసం టీడీపీ హయాంలో సాధించిన వృద్ధిరేటును తగ్గించి చూపారు. బొంకరా, బొంకరా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత అన్నట్లు ఆర్థికమంత్రి బుగ్గన్న రాజేంద్రనాద్ రెడ్డి తప్పుడు లెక్కలు తాటికాయను మించిపోయాయి. 2018-19 ఆర్థిక సంవత్సరంలో రూ. 6,80,332 కోట్లు (11.02 శాతం) స్థూల ఆదాయం అని ముందస్తు అంచనాల్లో ప్రకటించి 2018-19 ఆర్థిక సర్వే విడుదల చేశారు. కానీ, ఈ అంచనాలనే రూ. 6,21,301 కోట్లకు (4.45) కుదించి 2019-20 ఎకనామిక్ సర్వేలో చూపించారు. 2018-19లో టీడీపీ సాధించిన రూ. 53,718 కోట్ల ఆదాయన్ని తగ్గించి వృద్ధిరేటును 5.36 శాతంకు కుదించారు. దీంతో 2019-20 లో వృద్ధి రేటు 6.89 శాతంగా నమోదయ్యింది. సిగ్గువదిలేసినప్పుడు ఎన్ని అబద్దాలు అయినా ఆడవచ్చున్నట్లు.. నేరస్తులు గణాంకాల్లో కూడా తమ నేరప్రవృతిని నిరూపించుకున్నారు. రాష్ట్ర అవతరణ తరువాత ఇటువంటి కుట్రపూరిత గణాంకాలకు ఎన్నడూ ఒడిగట్టలేదు. 2020-21 లో కోవిడ్ తో పూర్తిగా పతనమైనటువంటి ఆర్థిక వ్యవస్థ నేపథ్యంలో దేశంలోనూ, రాష్ట్రంలోనూ నెగెటివ్ వృద్ధిరేట్లు నమోదయ్యాయి. కానీ, వైసీపీ ప్రభుత్వం మాత్రం రొయ్యలు, చేపలు ఎగుమతుల్లో 0.08 శాతం పాజిటివ్ వృద్ధి సాధించి దేశంలోనే 3 వ స్థానంలో నిలిచిందని తప్పుడు లెక్కలు చూపారు. కరోనా కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతులు నిలిచిపోయి దారుణమైన పరిస్థితులు నెలకొంటే వైసీపీ ప్రభుత్వం మాత్రం ఏకంగా రూ. 40 వేల కోట్లు మేర రొయ్యల ఎగుమతులు జరిగాయని నిస్సిగ్గుగా అబద్దాలు వల్లెవేశారు. బుగ్గన్న రాజేంద్రనాద్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా వృద్ధిరేట్లు పెరిగితే ఆదాయాలు పెరగాలి కదా.. అంటూ బొంకారు. కానీ, 2019-20 లో 6.8 శాతం వృద్ధి రికార్డు అయినప్పటికీ 2018-19 కంటే ఆదాయంలో ఒక్క శాతం కూడా పెరుగుదల కనిపించలేదు.

**తీర్మానం:**

**జగన్ రెడ్డి లూటీ ప్రజల జీవితాలకు శాపంగా మారింది. ప్రజల కొనుగోలుశక్తి దారుణంగా పడిపోయింది, పొదుపుశక్తి పూర్తిగా మందగించింది. గత 4 ఏళ్లలో చేపట్టిన అభివృద్ధి మచ్చుకైనా లేదు. దేశవిదేశాల్లో ఆంధ్రప్రదేశ్ అప్రదిష్టపాలైంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. నిరుద్యోగం ప్రబలిపోయింది. సంక్షేమం చట్టుబండలైంది. అన్నివర్గాల ప్రజల్లో అశాంతి నెలకొంది. కరోనా కన్నా జగన్ చేసిన లూటీనే ఈ ఆర్థికసంక్షోభానికి కారణం. జగన్ రెడ్డి తన లూటీతో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారు. భావితరాల భవిష్యత్ ను సర్వనాశనం చేశారు. నాశనానికి నిలువెత్తు రూపంగా జగన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో మిగిలిపోతాడు. అవినీతి పాలన సృష్టించిన వినాశనం ప్రజల కళ్లెదుటే ఉంది. రాబోయే ఎన్నికల్లో ఈ అవినీతి, అరాచక పాలకుడైన జగన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పి రాష్ట్రాన్ని, భావితరాల భవిష్యత్‌ను కాపాడాలి.**



చైతన్యరథం

# నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారిదే అగ్రస్థానం

(మొదటి పేజీ తరువాయి)

ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ లో పాలకులు విధ్వంసం చేయలేదు. కానీ ఏపీ లో సిఎం జగన్ విధ్వంసానికి పాల్పడ్డారు అని చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ హైదరాబాద్ లోనే స్థాపించారన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో టిడిపి ఎప్పుడూ వుంటుందని చెప్పారు. ఎన్టీఆర్ శతజయంతి వుత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించామని తెలిపారు. 1995 నుంచి ఇప్పటివరకు వరుసగా 28 సంవత్సరాల పాటు పార్టీ అధ్యక్షునిగా తనకు అవకాశం ఇచ్చిన కార్యక్తలకు ధన్యవాదాలు తెలిపారు. తాను ఎప్పటికీ తెలుగు ప్రజలకు ఋణపడి వుంటానని చెప్పారు. టిడిపి వచ్చిన అనంతరం తెలుగువారి స్థాయి పెరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీకి వచ్చిన ప్రతి అవకాశాన్ని ప్రజల కోసమే వినియోగించినట్టు తెలిపారు.







తెలంగాణ లో తెలుగుదేశం పార్టీ నాయకులు బాగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కార్యకర్తలతో మళ్ళీ సందడిగా మారటం శు భసూచకమన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కారక్రమం నిర్వహించటంతో పాటు, అన్ని నియోజకవర్గాలలో వేశారు అని చంద్రబాబు టీటిడిపి నాయకులను అభినందించారు. తెలుగుజాతి కోసమే ఎన్టీఆర్ టిడిపి పెట్టారని చెప్పారు. ఎన్టీఆర్, పీవీ నరసింహారావులు దేశానికి ధాసా, దిశ చూపించారు అని పేర్కొన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్ గా వుండటానికి తెలుగుదేశం పార్టీ చేసిన కృషే కారణమని చంద్రబాబు వెల్లడించారు.









చైతన్యరథం
















"ఓటమి భయంతోనే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై.. వైసీపీ నాయకులు దాడులు చేస్తున్నారు. టిడిపి నాయకులను ఆర్థికంగా దెబ్బ తీసేవిధంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. - బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే

# హనుమాయమ్మ మృతిపై జోక్యం చేసుకోండి

## హనుమాయమ్మ మృతిపై డీజీపీతో పాటు జాతీయ కమిషన్లకు చంద్రబాబు లేఖ

ప్రకాశం జిల్లాలో తెదేపా నేత భార్య, హనుమాయమ్మ మృతిపై డీజీపీ సహా పలువురు అధికారులను ఆ పార్టీ అధినేత చంద్రబాబు లేఖలు రాశారు. ఎస్సీ మహిళ మృతిపై జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ మేరకు జాతీయ ఎస్సీ కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్‌కు కూడా లేఖలు రాశారు. హనుమాయమ్మ మృతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలని కోరారు. ఘటనలో వైకాపా నేతలకు పోలీసుల సహకారంపైనా విచారించాలన్నారు. మృతురాలి కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని, ఆమె కుమార్తెకు ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ఏపి డీజీపీకి రాసిన లేఖలోని అంశాలు:**

- రాష్ట్రంలో దారుణమైన శాంతిభద్రతల పరిస్థితిపై ఇప్పటికే అనేక సార్లు మీకు తెలియజేశాము.
- కొందరు పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ... వైసీపీ నేతలకు బాసటగా నిలుస్తున్న కారణంగా జరుగుతున్న దౌర్జన్యాలను అనేక సార్లు మీ దృష్టికి తీసుకువచ్చాను.
- పోలీసులు నేరాలను అరికట్టడంపై పెట్టాల్సిన శ్రద్ధను.... ప్రజాస్వామ్య నిరసనలు అణిచివేసేందుకు పెడుతున్నారు.
- పోలీసుల సహకారంతో జరుగుతున్న వైసీపీ దౌర్జన్యాల్లో మహిళలు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీల వర్గాల ప్రజలు బాధితులు అవుతున్నారు.
- టంగుటూరు మండలం రావివారిపాలెంలో అంగన్ వాడీ కార్యకర్త గా పనిచేస్తున్న దళిత మహిళ సవలం హనుమాయమ్మ దారుణ హత్యకు గురైంది.
- ఇదే గ్రామానికి చెందని సంవలం కొండల రావు హనుమాయమ్మను ట్రాక్టర్ తో తొక్కించి అత్యంత దారుణంగా హతమార్చాడు.
- రెండు సార్లు ఆమెపై ట్రాక్టర్ నడిపించి మరీ కిరాతకంగా హనుమాయ్మను హత్య చేశాడు.
- ఈ సందర్భంగా అడ్డుకునే ప్రయత్నం చేసిన బాధితురాలి కుమార్తె మాధురిపైనా నిందితుడు దాడి చేశాడు.
- నిందితుడు ఎక్కడ ఉన్నాడు అనే విషయంలో స్థానికులు అక్కడికి వచ్చిన పోలీసులకు సమాచారం ఇచ్చినా అరెస్టు చేయకపోగా...అతను పారిపోయేందుకు సహకరించారు.



- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్త్రీ శిశు సంక్షేమ శాఖలో అంగన్‌వాడీ వర్కర్‌గా పనిచేస్తున్న హనుమాయమ్మకు ఇద్దరు పిల్లలు, భర్త ఉన్నారు.
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.1 కోటి ఆర్థిక సాయం చేయాలి. హనుమాయమ్మ కుమార్తెకు ఉద్యోగం ఇవ్వాలి.
- ఇదే సమయంలో హనుమాయమ్మ హత్యకు దారి తీసిన పరిస్థితులపైనా దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది.
- టీడీపీ ఎమ్మెల్యే బాల వీరాంజనేయ స్వామి ప్రభుత్వ చర్యలను తప్పు పడుతూ శాంతియుత నిరసనలకు దిగిన సందర్భంలో పోలీసులు ఆయనను అరెస్టు చేశారు.
- ఈ నిరసనల్లో హనుమాయమ్మ భర్త సలవం సుధాకర్ కూడా పాల్గొన్న సమయంలోనే ఈ హత్య జరిగింది.
- ఎమ్మెల్యే ప్రజాస్వామ్య పద్ధతిలో చేస్తున్న నిరసనలను అణిచివేసేందుకు దృష్టిపెట్టిన పోలీసులు....కిరాతకహత్యను మాత్రం పట్టించుకోలేదు.
- వైసీపీ గూండాలకు స్వేచ్ఛను ఇవ్వడం వల్లనే ఇలాంటి దారుణ హత్యలు జరుగుతున్నాయి.
- పట్టపగలు, అత్యంత దారుణంగా జరిగిన హనుమాయమ్మ హత్యలో పోలీసు అధికారుల పాత్రపై విచారణ జరపాలి.
- ఈ ఘటనలో పోలీసుల పాత్రపై సమగ్రమైన విచారణ జరగాలన్నా, నిందితులైన వైసీపీ వారికి శిక్షలు పడాలన్నా కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలి.

# హనుమాయమ్మను చంపింది జగన్ బ్యాచే

**– టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు**

ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గం రావివారిపాలెంలో దళిత మహిళ హనుమాయమ్మను అత్యంత దారుణంగా చంపడం వైసీపీ అరాచకాలకు పరాకాష్ట అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ "సినిమాలలో కూడా చూపని విధంగా ఘోరమైన, అతి కిరాతకమైన పద్ధతిలో వైసీపీ నాయకులు ట్రాక్టర్ల నాగళ్లతో హనుమాయమ్మను చంపారు. హనుమాయమ్మ పొత్తికడుపుపై దున్ని చంపడాన్ని చూస్తే వైసీపీ నాయకులు ఎంతకు బరితెగించారో అర్థమవుతోంది. అనాగరిక ప్రాంతాల్లో కూడా ఈ విధంగా ప్రవర్తించరు. ఏపీలో వైసీపీ రౌడీలు అనునిత్యం ఏదో ఒక ప్రాంతంలో చెలరేగిపోతూనే ఉన్నారు." అని అన్నారు. " అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న హనుమాయమ్మను వర్ణించడానికి వీలుకాని విధంగా అతిక్రూరంగా హత్య చేస్తే.. మహిళా కమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ ఎందుకు స్పందించటంలేదు? గతంలో అన్యాయానికి గురైన బాధిత మహిళను పరామర్శించడానికి చంద్రబాబు వస్తే ఆయనపై కేసు పెట్టిన వాసిరెడ్డి పద్మ.. హనుమాయమ్మను హతమార్చిన వైసీపీ గూండాల విషయంలో నోరెందుకు మెదపటంలేదు? మహిళా హెూం మంత్రి, మహిళా కమిషన్ ఛైర్మన్, మహిళా మంత్రులు, దళిత మంత్రులు జగన్ రెడ్డి చుట్టూ చేరి జగన్ చేసే అరాచకాలను కీర్తిస్తూ భజన చేయడానికే పనికొస్తారు తప్ప అన్యాయం గురించి మాట్లాడటానికి పనికిరారు. జగన్ దళిత మహిళలు, ప్రజలపై దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడు. జగన్ రెడ్డి దీనికి సరైన మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడో ఒక చిన్న సంఘటన జరిగితే రోడ్లెక్కి నిరసన తెలిపే ప్రజా సంఘాలు నేడు ఏమయ్యాయి? " అని ప్రశ్నించారు. గత నాలుగేళ్ల నుండి రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో మునుపెన్నడూ చూడని ఘోరాలు, దారుణాలు, అఘాయిత్యాలు జరుగుతుంటే హక్కుల కోసం పోరాడే హక్కుల సంఘాలు జగన్‌ను ప్రశ్నించాలని కోరారు. హనుమాయమ్మను కిరాతకంగా హత్య చేసిన హంతకులకు శిక్ష పడేంతవరకు తెలుగుదేశం పార్టీ పోరాడుతూనే ఉంటుందన్నారు. రాష్ట్రంలో పోలీసులు హంతకులను, కిరాయి రౌడీలను, వైసీపీ గూండాలను, గంజాయి సరఫరా చేసేవారికి అండగా ఉంటోందే తప్ప చట్టాన్ని, న్యాయాన్ని కాపాడటానికి ఏపీ పోలీసులు పూర్తిగా చేతులెత్తేశారని అర్థమవుతోందని తెలిపారు.

## పంట కాల్వల పూడికతీత పనులు చేయరా?



వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న కూడా రైతులకు నీరు అందించే పంట కాలువలలో పూడికతీత తీసిన దాఖలాలు ఎక్కడా లేవని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ అన్నారు. స్థానిక నేతలు, రైతులతో కలిసి మచిలీపట్నంలో విజయవాడ నుండి మచిలీపట్నం ప్రవహించే బందరు కాలువను ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రామరాజుపాలెం కాలువ పూడికతీత పనులు వెంటనే ప్రారంభించి ఆ కాలువ కింద సాగు చేసే వేలాది ఎకరాలకు సాగునీరు అందించే బాధ్యత పాలకులు, అధికారులపై ఉందన్నారు.

## రాజారెడ్డి రాజ్యాంగం అమలుచేస్తున్న వైసీపీ



టిడిపి నేతలపై జరుగుతున్న కక్ష సాధింపు చర్యలో భాగంగా గన్నవరం మండల పార్టీ ప్రెసిడెంట్ జాస్తి వెంకటేశ్వరరావు వెదురుపావులూరులోని రేఖుల షెడ్డుని అక్రమంగా కూల్చివేసిన స్థానిక ఎమ్మెల్యే తీరును నిరసిస్తూ కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, పెనమలూరు నియోజకవర్గ ఇంచార్జి బోడె ప్రసాద్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి నాయకులు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలుపరచకుండా జగన్మోహన్‌రెడ్డి రాసిన రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుపరుస్తున్నారని కొనకళ్ళ నారాయణ ఎద్దేవ చేశారు. దీనికి నిదర్శనమే రాష్ట్రంలో టిడిపి నాయకుల మీద జరుగుతున్న దాడులని అన్నారు. జాస్తి వెంకటేశ్వరరావును వైసీపీలోకి రమ్మంటే నిరాకరించినందుకే స్థానిక ఎమ్మెల్యే కక్ష సాధింపు చర్యలకు దిగారని, జాస్తిని ఆర్థికంగా దెబ్బతీసేందుకే ఇలాంటి చర్యలు చేస్తున్నారని అన్నారు.

చైతన్యరథం

# రాబోయే ఎన్నికల్లో వైసీపీ ధనిక పక్షం, తెలుగుదేశం పార్టీ పేదల పక్షం

## అంబానీ, ఆదానీ కంటే ధనవంతుడు జగన్ రెడ్డి: పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య

పేదవాడికి కూడు, గుడ్డ, నీడనిచ్చేందుకు పుట్టిన పార్టీ తెలుగుదేశం. పేదలంతా చంద్రబాబుతోనే ఉన్నారని వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తప్పదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముందస్తు ఎన్నికలకు వైసీపీ ఎందుకు భయపడుతుంది, గజగజ వణుకుతోంది. ముందస్తు ఎన్నికలకు వెళ్లామని పెద్దిరెడ్డి చెప్పడం. జగన్ భయపడి, తోకముడిచినట్లు కాదా? వైనాట్ 175 అన్న జగన్ ప్రగల్భాలు ఏమయ్యాయి? కుప్పం కొడతామని డాంబికాలు పలికారు ఏమైంది. నేడు ఎన్నికలపై ఎందుకు పేద, జీద పలుకులు పలుకుతున్నారు ? భయపడ్డారు. వైసీపీ మళ్లీ గెలిచే అవకాశం లేదని గ్రహించే ఒక్క రోజు కూడా అధికారాన్ని వదులుకోమని ముఖ్యమంత్రి లాంటి పెద్దిరెడ్డి అంటున్నారు. మహానాడులో చంద్రబాబు విడుదల చేసిన ప్రిలిమినరీ మ్యానిఫెస్టో చూచి జగన్, వైసీపీ నేతలు భయపడ్డారు. 4 ఏళ్లకే జగన్ భాగవతం ప్రజలకు అర్థమైంది. వైనాట్ 175 కాదు,



కనీసం ప్రతిపక్ష హెూదా దక్కే పరిస్థితి లేదని ఆయన గ్రహించినట్లున్నది. పెద్దిరెడ్డి సామ్రాజ్యంలో జగన్ వేలు పెట్టలేరు? పెద్దిరెడ్డి ముఖ్యమంత్రి అంతటి వాడు కాదని జగన్ చెప్పగలరా? కేంద్ర పెద్దలను చంద్రబాబు కలవటంతో జగన్ ఆయన బృందం బెంబేలెత్తున్నారు. జగన్ ఆటలు ఇక సాగవు. అన్ని విషయాలలోనూ జగన్ పీకల్లోతు కూరుకుపోయారు. రెండు కోట్ల రిస్ట్ వాచ్ వాడే వ్యక్తి, రూ. 4 వేలు ఖరీదైన వాటర్ బాటిల్ తాగే వ్యక్తి 1. 40 వేలు రూపాయలు చెప్పులు ధరించే జగన్ పేదవాడా? 2004 కంటే ముందు పేదవాడుగా ఉన్న జగన్, 2019 తర్వాత అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రిగా ఎలా రూపాంతరం చెందారు? తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ వేల కోట్లు అక్రమంగా సంపాదించింది నిజం కాదా? అవినీతి సొమ్మును కాపాడుకునేందుకే జగన్ పార్టీ పెట్టారు తప్ప ప్రజాసేవ కోసం కాదు. 27 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేసినపుడే జగన్ పతనం ప్రారంభమైంది. ఆయన ధనికపక్షం అని తెలిసిపోయింది. దళిత సుబ్రహ్మణ్యంని హత్య చేసిన అనంతబాబుకు అండగా నిలబడ్డనపుడే జగన్ కి దళితులు దూరమయ్యారు. ఆయన ధనిక పక్షమని గ్రహించారు. రాబోయే ఎన్నికలు కురుక్షేత్రంలో, వైకాపాది ధనికపక్షం, తెలుగుదేశం పార్టీది పేదల పక్షం. పేదవాడికి కూడు, గుడ్డ, నీడ, యిచ్చేందుకు స్థాపించిబడిన పార్టీ తెలుగుదేశం తాను సంపాదించిన అక్రమ సంపాదన కాపాడుకునేందుకు ఏర్పడిన పార్టీ వైసీపీ పార్టీ. రాబోయే రోజుల్లో , అంబానీలు, ఆదానీలను టాటాలను తలదన్నేధనికుడిగా మారనున్న జగన్ ఏరకంగా పేదల పక్షమో తెలియజేయాలని వర్ల రామయ్యగారు అన్నారు.

# జగన్ పాలన ఉద్యోగుల పాలిట మరణశాసనంగా మారింది: పట్టాభి

అధికారంలోకి వచ్చినప్పటినుంచీ జగన్మోహన్ రెడ్డి మోసాలపరంపర కొనసాగు తూనే ఉందని, రాష్ట్రంలో ఫలానావర్గాన్ని మోసంచేయకుండా ఆయన వదిలేశాడని చెప్పుకోవడానికి ఒక్కటీలేదని, ప్రతివర్గాన్ని మాయ మాటలతో మోసగిస్తూ, దగాచేస్తూ వారిగొంతుకోస్తూ ఆయన జగన్ మోసపురెడ్డిగా మిగిలాడనేది ఎవరూ కాదనలేని సత్యమని టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. "ఒకరైతు, కార్మికుడు, మహిళ, వ్యాపారి, విద్యార్థి, ఉద్యోగస్తుడు ఎవరిని అడిగినా జగన్ మోసపురెడ్డి బాధితులమేనని వాపోతున్నారు. జగన్ రెడ్డి భస్మాసుర హస్తం ఉద్యోగులపాలిట మరణ శాశనమైందనే చెప్పాలి. రాష్ట్రఅభివృద్ధిపథంలో కీలక వర్గమైన ఉద్యోగుల్ని జగన్ మోసపురెడ్డి దారుణంగా వంచించాడు. ఎన్నికలకు ముందు ఆయనచెప్పిన మాయమాటలునమ్మిన ఉద్యోగులు ఇప్పుడు జగన్ మోసపురెడ్డి బాధితులజాబితాలో ప్రథమస్థానంలో నిలిచారు. పీ.ఆర్సీ, సీ.పీ.ఎస్ రద్దు హామీలతో జగన్ మోసానికి, అబద్ధాలకు దారుణంగా బలయ్యారు. జగన్మోహన్ రెడ్డిని గెలిపించడంకోసం గతంలో శక్తికి మించిపనిచేసిన ఉద్యోగులు, ఆయనకు ఓట్లేయడంలో కూడా పోటీలుపడ్డారు. అలాంటి వారు ఇప్పుడు తమకు సమయానికి జీతాలువస్తే చాలని దేవుడిని వేడుకునే స్థితికి వచ్చారు. తనప్రభుత్వం ఉద్యోగులకు రూ.7వేల కోట్లకు పైబడి, డీఏ, పీఆర్సీ బకాయిలుంటే, జగన్ రెడ్డి తనపదవీకాలం ముగిసేలోపు కేవలం రూ.175 కోట్లే చెల్లిస్తాననడం వారిని మోసగించడంకాదా? ఈ ప్రభుత్వం రూ.7వేలకోట్లకుపైగా డీఏ, పీ.ఆర్.సీ బకాయిలు ఉద్యోగులకు చెల్లించాల్సిఉంటే, ప్రస్తుతానికి 2024జనవరిలో రూ.175కోట్లు (కేవలం 2.5శాతంచిల్లర) చెల్లిస్తామంటారా? మిగిలినసొమ్మును 2027నాటికి 16విడతల్లో (2024లో 4విడతల్లో రూ.700కోట్లు, 2025లో 4 విడతల్లో రూ.1400కోట్లు, 2026లో 4విడతల్లో రూ.2,100కోట్లు, 2027లో 4 విడతల్లో రూ.2,800కోట్లు) చెల్లిస్తామంటారా? 2024 జనవరిలో రూ.175కోట్లు చెల్లించడం అంటే జగన్ రెడ్డి తనపదవీకాలంముగిసేలోపు ఉద్యోగస్తులకు తానుపెట్టిన డీ.ఏ, పీఆర్సీ బకాయి లలో చెల్లిస్తున్నది కేవలం 2.5 శాతం మాత్రమే. మిగతాసొమ్ము 2024 ఏప్రియల్ ఎన్నికలతర్వాత ఏర్పడబోయే నూతనప్రభుత్వం చెల్లించాల్సిందే. ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిల్లో కేవలం 2.5శాతం చెల్లించడమేనా జగన్ మోసపరెడ్డి వారికిచేస్తున్న న్యాయం? ఈ మాత్రానికేనా ఉద్యోగులు చాలా ఆనందంగా ఉన్నా రని ప్రభుత్వంచంకలు గుద్దుకుంటోంది. ఇలావాయిదాల పద్ధతిలో చెల్లిస్తామని చెప్పడం తప్పించుకోవడమేకదా! వచ్చేమార్చి తర్వాత జగన్ ప్రభుత్వం ఉండ దు.. ఆ తరవాత ఏర్పడబోయే చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వం తప్పకుండా ఉద్యోగులకు న్యాయంచేస్తుంది. నిన్నటి ఉద్యోగుల సమావేశంలో రూ.7వేల కోట్లకుగాను తమప్రభుత్వం కేవలం రూ.175 కోట్లు మాత్రమే ఇస్తుందన్న జగన్ మాటలు, ఉద్యోగులపై ఆయనకున్న కక్షకు నిదర్శనాలనే చెప్పాలి. చంద్రబాబుహయాంలో వేసిన 11వ పీఆర్సీకమిటీ నివేదికను బయటపెట్టని జగన్ మోసపురెడ్డి, 12వ పీఆర్సీనివేదికతో ఉద్యోగుల్ని ఉద్ధరిస్తాడా? చంద్రబాబు 2018లో అశుతోష్ మిశ్రా నేత్రత్వంలో వేసిన 11వ పీఆర్సీ కమిటీ నివేదిక ఇంతవరకు ఈ ముఖ్యమంత్రి ఎందుకు బయటపెట్టలేదు? చెప్పులు అరిగేలా ఉద్యోగసంఘాలు ఎన్నిసార్లు నివేదికకోసం ముఖ్యమంత్రి చుట్టూతిరిగినా అది బయటపెట్టకుండా, నలుగురు సెక్రటరీలతో ఒకనోట్ తయారుచేసి, ముష్టి 23శాతం పీ.ఆర్.సీ.తో ఉద్యోగుల్ని మోసగించారు. 11వ పీ.ఆర్.సీ నివేదిక బయటపెట్టని ముఖ్యమంత్రి, మరలా 12వ పీ.ఆర్.సీకి కమిటీ వేసి న్యాయంచేస్తానంటే ఉద్యోగులుఎలానమ్మాలి? జగన్ మోసపురెడ్డి మోసాలు రుచిచూసిన ఉద్యోగులు ఎవరూ 12 పీ.ఆర్.సీ కమిటీని, ముఖ్యమంత్రి మాటల్ని నమ్మడంలేదు. దేశచరిత్రలో ఐ.ఆర్ (27శాతం) కంటే తక్కువ పీఆర్సీని (23శాతం) ప్రకటించిన ముఖ్యమంత్రిగా జగన్ మోసపురెడ్డి నిలిచిపోయాడు. దేశంలో రివర్స్ గేర్ పరిపాలనకు ట్రేడ్ మార్క్ గా మారిన జగన్ సర్కార్ పీ.ఆర్సీ విషయంలోకూడా అదేపంథాను కొనసాగిస్తూ ఒక రివర్స్ పీఆర్సీని ఉద్యోగస్తులకు బహుమతిగా ఇచ్చింది. అదిచాలదన్నట్టు ఆఖరికి ఉద్యోగుల జీ.పీ.ఎఫ్.సొమ్మును కూడా లాక్కొని పక్కదారి పట్టించిన ఘనుడు నేటి ముఖ్యమంత్రి జగన్ మోసపురెడ్డి. విభజనకష్టాలు, ఆర్థికఇబ్బందుల్ని లెక్కచేయకుండా ఉద్యోగులకు ఏకష్టం, ఇబ్బందిలేకుండా చంద్రబాబు వారికి న్యాయంచేశారు. చంద్రబాబు హయాంలో ఉద్యోగులకు ఠంఛన్ గా 1వ తేదీనే జీతాలందేవి. రాష్ట్ర విభజన తర్వాత రూ.16వేలకోట్ల ఆర్థికలోటు ఉన్నప్పటికీ దానిని అధిగమించి రికార్డుస్థాయిలో ఉద్యోగులకు 43శాతం ఫిట్ మెంట్ ఇచ్చిన ఘనత చంద్రబాబు గారిది. 2018లో 11వ పీఆర్సీ అమలుకు అశుతోష్ మిశ్రా నేత్రత్వంలో కమిటీ వేస్తే, తరువాత ముఖ్యమంత్రి అయిన జగన్ రెడ్డి సంవత్సరంలోపు అమలు కావాల్సిన పీఆర్సీకమిటీ నివేదికను తొక్కిపెట్టి, 2022లో కమిటీనివేదిక బయటపెట్టకుండానే కేవలం 23శాతం ఫిట్ మెంట్ ప్రకటించి, ఉద్యోగుల్ని దగాచేశాడు. ఉద్యోగసంఘాలు, నేతలు ఏంతప్పుచేశారని ముఖ్యమంత్రి వారిని తప్పుడకేసులతో వేధిస్తున్నాడు? కే.ఆర్.సూర్యనారాయణ ఏంతప్పుచేశాడని ఆయన్ని జైలుకుపంపే ప్రయత్నం చేస్తున్నారు? దగాకోరు జగన్ మోసపురెడ్డి ఉద్యోగులకు



ఇచ్చినహామీలు నెరవేర్చకుండా ఉద్యోగసంఘంనేతలపై తప్పుడు కేసులుపెట్టిస్తూ కక్షసాధింపులకు పాల్పడుతున్నాడు. ఇతరరాష్ట్రాలు సీ.పీ.ఎస్ రద్దుపై అసెంబ్లీతీర్మానాలు చేస్తుంటే, వారంలో సీ.పీ.ఎస్ ర్దదుచేస్తానన్న జగన్ మోసపురెడ్డి 4ఏళ్లలో ఒక్కసారి కూడా ఆదిశగా ఎందుకు ఆలోచించలేదు? తమడిమాండ్లకోసం ప్రభుత్వంపై ఒత్తిడితెస్తున్న ఉద్యోగసంఘ నేతల్ని ముఖ్యమంత్రి తప్పుడుకేసులతో వేధిస్తున్నారు. ఏ.పీ. గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఉద్యోగసంఘం నేత కే.ఆర్.సూర్యనారాయణ చేసిన తప్పేమిటి? సమయానికి జీతాలు ఇవ్వాలని, తమన్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరడమే ఆయన నేరమా? రాష్ట్రంలో రాజ్యాంగపరిరక్షకుడిగా వ్యవహరించే గవర్నర్ గారినికలిసి, ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను వారికి వివరించి, ప్రభుత్వానికి దిశానిర్దేశంచేయాలని కోరడం సూర్యనారాయణ గారు చేసినతప్పా.. దానికే ఆయన్ని వెంటాడివేధిస్తారా? అంటే ఈ రాష్ట్రంలో పౌరులెవరూ రాష్ట్ర గవర్నర్ ని కలవకూడదా? కలిసి తమసమస్యల్ని విన్నవించుకుంటే జగన్ రెడ్డి అమలుచేస్తున్న జేపీసీ సెక్షన్ల ప్రకారం అదినేరమా? గతంలోమాపార్టీ శాసనమండలిసభ్యులు, ఒకప్పటి ఉద్యోగ సంఘంనేత అశోక్ బాబుగారిపై ఈ ప్రభుత్వం గతంలో ఇలానే కక్షసాధింపులకు పాల్పడింది. ఉద్యోగులపక్షానే మాట్లాడటమే ఆయనచేసిన నేరం. ఒకపక్క ఉద్యోగ సంఘాలనేతల్ని తప్పుడుకేసులతో వేధిస్తూ, వారిఇళ్లకు పోలీసుల్ని పంపిన ముఖ్యమంత్రి మరోపక్క ఉద్యోగసంఘాలతో నిన్నసమావేశమై కొత్త డ్రామాకు తెరలేపారు. ఉద్యోగసంఘనాయకులపై జరుగుతున్న ఈ దాడుల్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. వారికి అన్నిరకాలుగా అండగా నిలబడుతుంది. ఉద్యోగుల హెల్త్ కార్డుల్ని చిత్తు కాగితాలుగా మార్చిన జగన్ రెడ్డి, హెల్త్ కార్డులకోసం ప్రతిఉద్యోగినుంచి గతంలో టీడీపీప్రభుత్వం ప్రతినెలా 90రూపాయాలు వసూలుచేస్తే, జగన్ సర్కార్ ఆ మొత్తాన్ని అమాంతం పెంచి, నెలకు రూ.300లు వసూలుచేస్తోందని ఆయన విమర్శించారు.

చైతన్యరథం

# ఆస్ట్రేలియా క్యాపిటల్ నగరం కాన్బెర్రా లో వేడుకగా శకపురుషుడు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవం



ఆస్ట్రేలియా రాజధాని కాన్బెర్రా నగరం లో వేడుక గా శత జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి గా హీరో శివాజీ హాజరయ్యారు. కాన్బెర్రా అన్న ఎన్టీఆర్ గారి ఫ్యాన్స్ జరిపిన ఈ కార్యక్రమానికి నాట ప్రెసిడెంట్ ప్రసాద్ తిపిరనేని అధ్యక్ష్యత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ఎన్టీఆర్ సింప్లిసిటీ. పని పట్ల ఉండే అంకితం. ప్రజలు అవసరాలు కు తగ్గట్టు సాయం చేయడం ఆయన లోని గొప్పతనం అన్నారు. ముఖ్య అతిథి హీరో శివాజీ మాట్లాడుతూ..పేదరిక నిర్మూలన.అవినీతి నిర్మూలన. అసమానతలు తొలిగించడమే ధేయం గా కృషి చేసిన మొట్టమొదటి వ్యక్తి అన్న నందమూరి తారకరామారావు అని కొనియాడారు. రాజకీయాలు లో ఎన్టీఆర్ లాంటి నిబద్దత. నిజాయితీ. నిగర్వం లాంటి వ్యక్తులు ఇప్పుడు అతి తక్కువ మంది మాత్రమే ఉన్నారు అని వ్యాఖ్యనిచ్చారు. ఈ సందర్భంగా పలువురికి వారి చేసిన సేవలు కు గాను శివాజీ చేతుల మీదగా అవార్డు లు ప్రధానం చేసారు. ఈ శత జయంతి వేడుక విజయవంతం కోసం అనేక మంది కష్టపడ్డారు అని వారి అందరకి పేరు. పేరున కృతజ్ఞతలు. అభినందనలు తెలిపారు నిర్వాహకులు.



























రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

ముస్లిం సోదరుల మనోభావాలతో పాటు వారి ఆత్మ గౌరవానికి సంబంధించి ఈ హజ్‌హౌస్‌ను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సకల సదుపాయాలతో ప్రారంభిస్తామని యువగళం సాక్షిగా మాట ఇస్తున్నా
- నారా లోకేశ్, టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



# దళితులపై జగన్ ప్రభుత్వం దౌర్జన్య కాండ

మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దానియేలు మాట్లాడుతూ జగన్ దళితులకు మేనమామన అని చెప్పి దళితుల ఓట్లతో గద్దెనెక్కి, దళితులపై హత్యలు, అత్యాచారాలు చేయిస్తూ, దళితులపై ఉక్కుపాదం మోపుతున్నాడని విమర్శించారు. దళిత శాసనసభ్యుడు వీరాంజనేయ స్వామి మీద దాడి జగన్ అహంకారానికి పరాకాష్ట అన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేయిస్తారా! ఒక శాసనసభ్యుడి చొక్కా చించి, వ్యాన్ లోకి విసిరేయడం చూస్తుంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ఉందా అని ప్రశ్నించారు. ఒక ప్రజాప్రతినిధికి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించే హక్కు లేదా అన్నారు. రాష్ట్రంలో వైసిపి నాయకులు వీధి రౌడీలు, గుండాల ప్రవర్తించడం చూస్తుంటే రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఏం చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో హెూమ్ మినిస్టర్ ఒక కీలుబొమ్మగా తయారైంది అన్నారు.



దళితులను దళితులపై ఉసిగొలిపి, వాళ్లకు వాళ్లే కొట్టుకునే విధంగా జగన్ రెడ్డి కుట్రపన్నాడు అన్నారు. నిన్న ఒక దళిత మహిళపై ట్రాక్టర్లతో తొక్కించి, కాళ్లతో తన్ని అతి కిరాతకంగా చంపేసిన ఘటన వెలుగులోకి వచ్చిందన్నారు. ఆ దళిత మహిళ చావుకు జగన్ రెడ్డి కారణమన్నారు. ఇది ప్రభుత్వ హత్యగా భావించాలన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు దళిత డ్రైవర్ని చంపేసి డోర్ డెలివరీ చేస్తే, అటువంటి కిరాతకుడికి, అంతకుడికి వైసిపి నాయకులు సన్మానాలు, సభలు పెట్టి గౌరవించడం సిగ్గుచేటు అన్నారు. వైసీపీలో ఉన్న దళిత శాసనసభ్యులు, మంత్రులు, పార్లమెంటు సభ్యులు దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు చేయిస్తుంటే కల్లుండి చూడలేని కబోదుల్లా తయారయ్యారని విమర్శించారు.

రానున్న రోజుల్లో దళిత సమాజం మిమ్మల్ని క్షమించదన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఫైల్ అయిందని, రాష్ట్ర గవర్నర్ గారు వీటిపై తక్షణమే స్పందించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలని, అవసరమైతే రాష్ట్రపతి పాలన విధించాలని కోరారు. ఈ సమావేశంలో దళిత నాయకులు కలపాటి ప్రసాద్, దేవరపల్లి అంజనేయులు, వేల్పుల విజయ్ కుమార్, దోమకొండ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరామిరెడ్డి పై దాడి చేయడం దుర్మార్గమైన చర్య: సామకోటి



సత్య సాయి జిల్లా, పుట్టపర్తి జిల్లా నియోజకవర్గం పత్రికా ముఖంగా నెల్లూరు జిల్లాలో జరిగినటువంటి టిడిపి జాతీయ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి వైసీపీ చిల్లర గుండాలు దాడి చేయడం హేయమైన చర్యాన్ని సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తీవ్రంగా ఖండించారు. ఇంత దుర్మార్గమైన పనికి పాల్పడ్డారని వైసీపీ నాయకుల పై ఆయన ధ్వజమెత్తారు పదిమంది చిల్లర యువకులు నల్ల ముసుగులు ధరించి కాపు కాసి దాడి చేయడం ఇది వైసీపీ నాయకుల పనేనని అన్నారు.

## చంద్రబాబును కలిసిన బోయకొండ మాజీ చైర్మన్



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును హైదరాబాదులోని ఆయన నివాసంలో సోమవారం బోయకొండ గంగమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఎస్ కే రమణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారని పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండల టిడిపి నాయకులు మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడును దుశ్శా లువాతో ఘనంగా సన్మానించి షిరిడి సాయి నాధుని ప్రతిమను రమణారెడ్డి బహుకరించారని వారు తెలిపారు. టిడిపి అభివృద్ధికి నాయకులందరూ కృషి చేయాలని చంద్రబాబు ఆదేశించారని వారు తెలియజేశారు.

## మహాశక్తి పథకంతో మహిళల స్వావలంబనకు కృషి

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం అమలు చేసి మహిళల స్వావలంబనకు కృషి చేస్తామని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరులో పర్యటించిన ఆయన భవిష్యత్తుకు గ్యారెంటీ మరియు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి టిడిపి మిని మ్యానిఫెస్టో ను వివరించారు.

## సంపద సృష్టించడం చంద్రబాబుకే సాధ్యం

సంపదను సృష్టించడం కేవలం చంద్రబాబునాయుడికే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీవీ జయ నాగేశ్వరరెడ్డి అన్నారు. ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని గోనెగండ్ల మండల కేంద్రంలో నాగలిపట్టి దుక్కిదున్నారు. ఈ ఏడాది వర్షాలు సకాలం లో కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ గాజులదిన్నె హనుమంతు, గోనెగండ్ల మేజర్



సర్పంచ్ హైమావతి, నజీరాసాహెబ్, తిరుపతయ్యనాయుడు, బేతాళ బడేసా, రామాంజినేయులు, ఎర్రబాడు శ్రీనివాసులు, నూరహమ్మద్, అడ్వ కేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అధికారం శాశ్వతం కాదు: కోళ్ల బాలాజీ

అధికారం శాశ్వతం కాదన్న విషయాన్ని వైసిపి నాయకులు గుర్తుంచుకోవాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ రాంప్రసాద్ అన్నారు. శృంగవరపుకోట నియోజకవర్గ వేపాడ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
ఇటీవల రాజమహేంద్రవరంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం విజయవంతం అయిందని. మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో అత్యంత ప్రజాధరణ పొందిందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో గల అన్ని



మండలాల్లో వాటర్ లిస్టులో అవకతవకలు చోటు చేసుకున్నాయనే సమాచారం నేపథ్యంలో బూత్ లెవెల్ కోఆర్డినేటర్లు అప్రమత్తమయి, అర్హత కలిగి ఓటర్ లిస్టులో పేరు లేని వారిని గుర్తించి, మరలా నమోదు చేయించేందుకు తగిన చర్యలను చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## మరణించిన టిడిపి నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

శృంగవరపుకోట మండల కేంద్రం స్థానిక పుణ్యగిరిలో నివాసముంటున్న ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు సరిపల్లి రాము గత నాలుగు రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న శృంగవరపుకోట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి స్థానిక టిడిపి నాయకులతో కలసి మంగళవారం రాము కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పార్టీ తరపున రాము కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అభ్యర్థి జిశెట్టి అరుణ, ఎస్. కోట మండల పార్టీ అధ్యక్షులు జి. ఎస్. నాయుడు, ఐటీడిపి రాష్ట్ర కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, ఎస్. కోట గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), ఐటీడిపి నియోజకవర్గ కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, యువత ఎస్. టి. ఆర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం



## అనర్థదాయక నిర్ణయాలు

ఎమ్మెల్యేల అవినీతి, అక్రమాలు, అంతర్గత కుమ్ములాటలు, దీని గుకి తోడు జగన్ పాలన, అడ్డదిడ్డమైన విధానాలు, అర్థం పర్థం లేని నిర్ణయాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో శాపాలుగా మారనున్నాయి. మించిన అవకాశాలు కనిపిస్తున్నాయి. వీటన్నింటికి ముఖ్యమంత్రిగా జగనే బాధ్యుడు. అధికారంలోకి రాగానే ప్రజావేదిక కూల్చివేతతో కర్కశ మనస్తత్వాన్ని చాటి చెప్పి తన పాలన ఎలా ఉంటుందో సంకేతాలు పంపారు. రాష్ట్ర రాజధాని అమరావతి పై మూడు ముక్కలాట ప్రారంభించారు.రాష్ట్ర అభివృద్ధిని తీవ్రంగా దెబ్బతీశారు. శరవేగంగా సాగుతున్న పోలవరం పనులకు బ్రేకులు వేశారు. ఉద్యోగుల నిరసనలపై ఉక్కు పాదం మోపారు. టీచర్లను హింసించి, వేధించి బద్ధ శత్రువులుగా చేసుకున్నాడు. గ్రామీణ అభివృద్ధికి సంబంధించిన నిధులను లాగేసుకొని సొంత పార్టీ సర్పంచ్లను నానా తిప్పలు పె డుతున్నారు. మున్సిపాలిటీలలో కూడా ఇదే తతంగం. బిల్లులచెల్లింపులు అంతకంటే లేవు. దీనితో సొంత పార్టీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు మండిపోతున్నారు. ఇలా ఒకటే రెండు కాదు కర్ణుడికి శాపాల్లా సీఎం జగన్ ను వేధిస్తున్నాయి ప్రజల్లో తీవ్ర ఆ గ్రహం వ్యక్తం అవుతుంది. గతంతో పోలిస్తే ఉప్పు, పప్పు, బియ్యం, వంటలు నెలలతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పెట్రోల్ పై వేస్తున్న వాతలను జగన్ సర్కార్ తగ్గించుకుంటే నిత్యవసర సరుకుల ధరలు దారిలోకి వచ్చే అవకాశం ఉంది. ఆ దిశగా ఆలోచించే విషయమే జగన్ మర్చిపోయారు. బటన్ నొక్కి కోట్లు ప్రేమ ధ్యాస పెట్టిన జగన్ ఇవన్నీ చిన్నపాటి విషయాలు కనిపిస్తున్నాయి. బొంతో ఒరియా కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలన్న అంశంపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో 52 తో ఏజెన్సీ పరిధిలోని స్థానిక గిరిజనులు మండిపోతున్నారు. ఇకపోతే రైతుల సంగతి చెప్పనక్కర్లేదు. ధాన్యానికి మద్దతు ధరలు దక్కడం లేదన్న ఆందోళన నెలకొంది. రైతు భరోసా కేంద్రాల్లో దోపిడీ జరుగుతున్నది. ధాన్యం సేకరణలో 80 కేజీలకు నాలుగు కేజీలు, 100 కేజీలకు5 కేజీలు తీసుకుంటాం అదనంగా తీసుకోవడంతో ఆవేశంతో ఊగిపోతున్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, గంగవరం పోర్టు అదానికి అప్పగింత, రైల్వే జోన్ ఉద్యమాలు ఉత్తరాంధ్రలో జోరు అందుకున్నాయి. కార్మికుల ఆందోళన ప్రభావం ఇతర వర్గాలపై కూడా తప్పకుండా ప్రభావం చూపే అవకాశం ఉంది. జీతాలు, పెన్షన్లు సకాలంలో చెల్లించకపోవడం, వేతన సవరణపై ఉద్యోగ సంఘాలు వెలిబుచ్చుతున్న అసంతృప్తి సమాజంలోని మిగతా వర్గాలను సైతం ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఇవన్నీ తెలిసినా జగన్ ఇంకా మొండి గానే వ్యవహరిస్తున్నారంటే 151 సీట్లు గెలుచుకున్న తనకు డోకా లేదని ఆయన భావిస్తున్నట్లు కనిపిస్తోంది. తేదీ మారకుండా నొక్కుతున్న బ టన్లు తనను కాపాడుతాయని ఆయన గట్టి నమ్మకంతో ఉన్నట్లు భావించవలసి వస్తుంది.

# జగన్ ఢిల్లీ పర్యటన ఆంతర్యం వేరు: దేవినేని ఉమ

జగన్మోహన్ రెడ్డి సుడిగాలి ఢిల్లీపర్యటన ఆంతర్యం అంతా తనహాయాంలో పోలవ రం ప్రాజెక్ట్ కు సంబంధించి నిర్మించిన గైడ్ బండ్ కుంగుబాటుకు గలకారణాలపై చర్చలు జరిపేందుకేనని, ఈ వ్యవహారాన్ని పోలవరంప్రాజెక్ట్ అథారిటీవిభాగం, సెంట్రల్ వాటర్ కమిషన్ వారికి తెలియచేయడంవల్లే ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లి సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వచ్చిందని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు స్పష్టంచేశారు.మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ.." పోలవరం ప్రాజెక్ట్ సందర్శనకు ఏ మీడియాను ప్రభుత్వంగానీ, ముఖ్యమంత్రి గానీ ఎందుకు అనుమతించడంలేదు? కేవలం సాక్షి మీడియాకు, ఐ అండ్ పీ.ఆర్ విభాగానికిమాత్రమే ఎందుకు అనుమతిస్తున్నారు? ఇతరమీడియా సంస్థలు, ప్ర తినిధుల్ని ఎందుకు పోలీస్ వలయంలో ఉంచుతున్నారు? ఈ వ్యవహారంపై నేడు మీడియా ప్రతి నిధులు ప్రభుత్వాన్ని నిలదీసింది వాస్తవంకాదా? ఈరోజు పోలవ రం ప్రాంతం చుట్టుపక్కల నిర్వాసితులు, ఇతరప్రజలు ఎవరూలేకుండా ఎందుకు చేశారు? ముఖ్యమంత్రి పోలవరం పర్యటన వివరాల్ని మీడియాకు తెలియకుండా ఎందుకు గోప్యంగా ఉంచారు? జగన్ పోలవరం ఎత్తుని తగ్గిస్తాడన్న కే.సీ.ఆర్ వ్యాఖ్యల్ని ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎందుకు ఖండించలేదు? నేడు పోలవరంప్రాజెక్ట్ ప్రాంతంలో ముఖ్యమంత్రిపర్యటన, ఇతరవివరాల్ని ఎందు కు గోప్యంగా ఉంచారు? ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడటానికి ఎందుకు భయపడుతు న్నారు? ఈనాడు, ఆంధ్రజ్యోతి యాజమాన్యాలంటే ముఖ్యమంత్రికి పడదు.. మరి మిగతా మీడియాఛానెళ్లు, పత్రికలతో ఎందుకు మాట్లాడలేదు? ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి సిగ్గులేకుండా ఎన్నాళ్లు వాస్తవాలు ప్రజలకు తెలియకుండా కప్పిపుచ్చుతారు? ఈ ప్రభుత్వానికి ఇంకా 278రోజులుమాత్రమే మిగి లి ఉంది. ముఖ్యమంత్రి ఈ నాలుగేళ్లలో కేవలం 4సార్లు మాత్రమే పోలవరం ప్రాజెక్ట్ ను సందర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ ని జగన్ పోలవరం బ్యారేజ్ గా ఎందుకు మార్చాడో సమాధానం చెప్పాలి. 150 అడుగులఎత్తులో కట్టాల్సిన పోలవరం డ్యా మ్ ని 135 అడుగులఎత్తులోనే నీళ్లు నిలబెట్టడానికి రూ.12,911కోట్లకు ఎందు కు ఆమోదం తెలిపారో ముఖ్యమంత్రి చెప్పాలి. తనకమీషన్ల కక్కుర్తికోసం.. రివర్స్ టెండరింగ్ లోపోయిన డబ్బుని రాబట్టుకోవడానికే ముఖ్యమంత్రి పోలవరా న్ని నాశనంచేశాడు. గతంలో పొరుగురాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనం. (తెలంగాణ సీఎం కే.సీ.ఆర్ వ్యాఖ్యలతాలూకా వీడియోను దేవినేని ఉమా ఈ సందర్భంగా విలేకరులకు చూపించారు.) కే.సీ.ఆర్ చేసిన వ్యాఖ్యలపై జగన్మోహన్‌రెడ్డి ఇంతవరకు ఎందుకు సమాధానం చెప్పలేదు? ఎన్నికలసమయంలో పక్కరాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి రూ.1200కోట్లు తెచ్చుకున్న జగన్మోహన్ రెడ్డి లోపాయి కారీతనమే కే.సీ.ఆర్ వ్యాఖ్యల్లోని ఆంతర్యం. చేతిలో 31మంది ఎంపీలను ఉంచుకొని 4ఏళ్లలోజగన్ రెడ్డి పోలవరం నిర్మాణానికి ఎన్నినిధులు సాధించాడు? చేసిన ఉత్తుత్తిపనులకు సంబంధించిన నిధుల్ని కూడా కేంద్రంనుంచి ఎందుకు రాబట్టులేక పోతున్నాడు? 5ఏళ్లలో చంద్రబాబుగారి నాయకత్వంలో రూ.11,537 కోట్లు ఖర్చుపెట్టి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం 72శాతం పూర్తయింది., 28సార్లు చంద్రబాబుగారు పోలవరం ప్రాజెక్ట్ సందర్శించారు. ప్రతిసోమవారాన్ని పోలవారంగా మార్చి, ప్రాజెక్ట్ పనులపై టీడీపీప్రభుత్వంలో చంద్రబాబుగారు సమీక్షచేశారు. ఏనాడు ఆయన మీడియాను అనుమతించకుండా, జగన్ మాదిరి దొంగచాటుగా పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించింది లేదు. 4ఏళ్లలో జగన్ రూ.2,881కోట్లకు సంబంధించిన పనులకు మాత్రమే కేంద్రప్రభుత్వం నుంచి అనుమతి పొందాడు. ఆ మొత్తానికి సంబంధించిన సొమ్ముని కూడా ఈ చేతగాని ముఖ్యమంత్రి ఎందుకు కేంద్రం నుంచి రాబట్టుకోలేకపోయాడు? చంద్రబాబుగారు రూ.11,537కోట్లకు పనులు చేశారు. అలానే ప్రాజెక్ట్ డీ.పీ.ఆర్-2 మొత్తానికి 2019 ఫిబ్రవరిలోనే రూ.55, 546కోట్లకు అనుమతులు పొందారు. చేతిలో 31 మంది పార్లమెంట్ సభ్యుల్ని ఉంచుకున్న జగన్మోహన్ రెడ్డి నేటికీ డీ.పీ.ఆర్-2 కి సంబంధించి కేంద్రంనుంచి ఎందుకు అనుమతులు పొందలేకపోయాడు? ముఖ్యమంత్రి తన 31మంది ఎంపీలను బాబాయ్ హత్యకేసునుంచి అవినాశ్ రెడ్డిని బయటపడేయటానికే వినియోగిస్తున్నాడుతప్ప, రాష్ట్రంకోసం, ప్రజలకోసంకాదు. సీబీఐ, ఈడీకేసులతో పాటు, బాబాయ్ హత్యకేసులో ఇరుకున్న ముఖ్యమంత్రినోరు తెరవలేని దుస్థితి. జగన్మోహన్ రెడ్డి చేతగాని తనంతో విభజనచట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన లక్షకోట్లు రాకుండాపోయాయి. చంద్రబాబు గారు 414రోజుల్లో రికార్డుస్థాయిలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మిస్తే, రివర్స్ టెండరింగ్ డ్రామాలాడి తెలివి తక్కువ నిర్ణయాలతో జగన్మోహన్ రెడ్డి ప్రాజెక్ట్ ను సర్వనాశనం చేశాడు. ఇంతకు ముందు డయాఫ్రమ్ వాల్ కు కలిగిన నష్టాన్ని జగన్ అతని ప్రభుత్వం గుర్తించలేదు. ఇప్పుడు గైడ్ బండ్ ఎందుకు కుంగిందో తెలుసుకోలేక పోయాడు? పట్టిసీమ దండగని, దానికి సంబంధించిన మోటార్లను తుప్పుపట్టించిన దద్దమ్మలు మరలా రూ.786కోట్లతో మరో ఎత్తిపోతల పథకం ఎందుకు కడతామంటున్నారు? ప్రాజెక్ట్ పరిధిలోని నిర్వాసితులకు న్యాయంచేయలేని చేతగాని దద్దమ్మలు బ్యూటిఫికేషన్ పేరుతో రూ.300కోట్లు తగలేసి విగ్రహాలు ఎందుకు పెడుతు న్నారు? ఎన్నికలు వస్తున్నాయనే ఈ డ్రామాలకు ముఖ్యమంత్రి తెరలేపాడు. ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించినా, నీటినిల్వసామర్థ్యం తగ్గించినా జగన్ రెడ్డిఇంకా 20వేల నిర్వాసిత కుటుంబాలకు న్యాయంచేయాలి. జూలైలో వరదలురాబోతున్న వేళ వారిని ఆదుకోవడానికి జగన్ అతనిప్రభుత్వం ఏంచేయబోతోంది? పోలవరం ప్రాజెక్ట్ ను తాను అనుకుంటున్నట్టు జగన్ రెడ్డి 135 అడుగులకే పరిమితంచేసినా కూడా ఇప్పటికీ 20వేల నిర్వాసిత కుటుంబాలకు పైగా న్యాయం చేయాల్సి ఉంది.195 టీఎంసీల నీళ్లు నిల్వ చేయాల్సిన పోలవరండ్యామ్ ని కేవలం 92టీఎంసీలకే పరిమితం చేయడానికి ఎందుకు ఆరాటపడు తున్నారు ? కేంద్రంనుంచి నిధులురాబట్టుకోలేకనే ముఖ్యమంత్రి ప్రాజెక్ట్ పరిధిలోని గుంతల్ని ఇసుకతోపూడ్చే ప్రయత్నాలు చేస్తున్నాడు. రేపు జూలైలో భారీస్థాయి లో వరదరాబోతున్నవేళ ముఖ్యమంత్రి నిర్వాసితులకు ఏం న్యాయంచేస్తున్నాడో, వారిని ఎలా ఆదుకోబోతున్నాడో సమాధానం చెప్పాలి. గతంలోనే నిర్వాసితులు ప్రాణాలు కాపాడు కోవడానికి కొండలు, గుట్టలుఎక్కారు. గతంలో వరదలు వచ్చినప్పుడు ఈముఖ్యమంత్రి నిర్వాసితులకు కనీసంతాగడానికి నీళ్లకూడా ఇవ్వలేదు. నిత్యావసరాలు కూడా అందించకుండా వారిని గాలికి వదిలేశాడు. ఈ ప్రభుత్వానికి ఇంకా 278రోజులసమయమే ఉంది. వరదలువచ్చేనాటికి కేంద్రప్రభుత్వం నుంచి డీపీఆర్-2 అనుమతి పొందకుండా, కేంద్రంనిధులు ఇవ్వకుండా జగన్ నిర్వాసితుల్నిఎలా ఆదుకుంటాడు? అని దేవినేని ఉమ ప్రశ్నించారు.



దేవినేని ఉమ, మాజీ మంత్రి

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రంలో దళిత మహిళలపై అఘాయిత్యాలకు అడ్డు అదుపులేకుండా పోయింది. రక్షణ కల్పించాల్సిన అధికార పార్టీ నేతలే దళిత స్త్రీలను హత్య చేయడం దుర్మార్గం. వైసీపీ గూండాల సైకోయిజానికి నిదర్శనం. హంతకుడైన కొండలరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. - పీతల సుజాత



# వైసిపి దురాగతాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది: అచ్చెన్న



రాష్ట్రంలో వైసీపీ దురాగతాలకు అడ్డూఅదుపు లేకుండా పోయిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం సొంత జిల్లాలోనే శాంతిభద్రతలు లేవన్నారు.

మొన్న నెల్లూరులో ఆనం వెంకటరమణారెడ్డిపై, నిన్న కొండేపిలో బాలవీరాంజనేయ స్వామిపై దాడికి పాల్పడ్డారన్నారు. టంగుటూరులో సుధాకర్ అనే టీడీపీ నాయకుడు పార్టీలో క్రియాశీలంగా పనిచేస్తున్నాడని ఆయన భార్యను ట్రాక్టర్‌తో తొక్కించి మరీ చంపేశారని మండిపడ్డారు. నేడు కడప జిల్లా, గోపవరంలో టీడీపీ జెడ్పీటీసీ జయరామిరెడ్డిపై కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారన్నారు. ఇది సైకో పాలనకు నిదర్శనమని... రాష్ట్రంలో ప్రజలు, ప్రతిపక్షాలపై దాడులు చేస్తుంటే జగన్ రెడ్డి సంతోషించడాన్ని ఏమంటారని ప్రశ్నించారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు వైసీపీ రౌడీమూకలను కట్టడి చేయడం మాని వారికి వత్తాసు పలుకుతూ చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు.

ప్రతిపక్షనేతలపై వైసీపీ గూండాల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

జయరామిరెడ్డికి, ఆయన కుటుంబ సభ్యులకు ఏదైనా జరగరానిది జరిగితే జగన్ రెడ్డిదే బాధ్యత అని అన్నారు. జయరామిరెడ్డిపై దాడికి పాల్పడ్డ నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.



ఎన్టీఆర్ శతజయంతోత్సవాల్లో భాగంగా పెదకాకాని సెంటర్ నందు 10 అడుగుల భారీ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ధూళిపాళ్ల నరేంద్ర, నన్నపనేని రాజకుమారి, ఎమ్మెల్సీ అశోక్‌బాబు తదితర టీడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ మేనిఫెస్టోను ప్రజలోకి తీసుకెళ్లాలి: సునీత



టీడిపి పార్టీ తీసుకు వచ్చిన మినీ మేనిఫెస్టోను టీడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విస్తృతస్థాయిలో ప్రజలోకి తీసుకువెళ్లి ప్రచారం కల్పించాలని మాజీ మంత్రి పరిటాల సునీత కోరారు. రాప్తాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నాయకులు కార్యకర్తలతో ఆమె సమావేశం నిర్వహించారు.

సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. వారిని ఆదుకోవడం కోసమే మేనిఫెస్టో తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యంగా టిడిపి మేనిఫెస్టో మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. ఈ మేనిఫెస్టోను చూసిన మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా పాలాభిషేకం చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు.

## 14 నుండి కుప్పంలో చంద్రబాబు పర్యటన

టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో జూన్ 14వ తేదీ నుండి మూడు రోజుల పాటు నాలుగు మండలాలలో పర్యటిస్తారని తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం పేర్కొన్నారు. కుప్పం, గుడిపల్లి, శాంతిపురం, రామకుప్పం మండలాలలో చంద్రబాబు పర్యటించేలా షెడ్యూల్ ఖరారు చేస్తున్నారు. అధినేత పర్యటనను విజయవంతం చేయడానికి ఇప్పటి నుండే తెలుగు తమ్ముళ్ళు సమాయత్తం అవుతున్నారు.

## ఎమ్మెల్యే రామానాయుడు అక్రమ అరెస్టుకు ఖండన



పాలకొల్లు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు అక్రమ అరెస్టును ఆచంట నియోజకవర్గం ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి తానేటి మదన్మోహన్ మంగళవారం తీవ్రంగా ఖండించారు.యలమంచిలి మండలం చించినాడ గ్రామంలో దళితులకు కేటాయించిన భూముల్లో అక్రమంగా తరలిస్తున్న ఇసుక మట్టి మాఫియాను అడ్డుకుంటున్న ఎమ్మెల్యే రామానాయుడును అక్రమంగా అరెస్టు చేసి జిల్లాలోని పోలీస్ స్టేషన్లకు తిప్పుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## టిడిపి విస్తృతస్థాయి సమావేశం



గాజువాక నియోజక వర్గ పరిధిలో టిడిపి విస్తృత సమావేశం మంగళవారం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా విశాఖపట్నం టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు గాజువాక మాజి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాయకులు, కార్యకర్తలు రానున్న ఎన్నికలలో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు సీఎం కావాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని ఆయన అన్నారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో అని వర్గాల వారికీ అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 86వ వార్డు అధ్యక్షులు మాడిసకనకరాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పేదలకు రెండు రూపాయలకే భోజనం



నర్సీపట్నంలో మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో అన్న మొబైల్ క్యాంటీన్‌ను ప్రారంభించారు. మరిడమ్మ గుడి వద్ద వాహనం ప్రారంభించిన అనంతరం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ ఆనాడు ఎన్టీఆర్ రెండు రూపాయలకే కేజీ బియ్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని జూన్ 12 నుంచి నిరంతరం రెండు రూపాయలకే పేదలకు భోజనం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి, కుమారుడు రాజేష్ పాల్గొన్నారు.

## కన్నాను కలిసిన కంచేటి సాయి



పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ కంచేటి సాయి మంగళవారం గుంటూరులోని కన్నా నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా కంచేటి సాయి పలు రాజకీయ అంశాలపై కన్నాతో చర్చించారు. ఇటీవలే కంచేటి సాయిని వైసీపీ నుంచి సస్పెండ్ చేస్తూ పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే.

చైతన్యరథం

https://www.telugudesam.org/



వంతెన కూలిన ఘటనలో కారకులను విడిచిపెట్టే ప్రసక్తే లేదు. వంతెన నిర్మాణంలో అనేక లోపాలు ఉన్నాయి. 14 నెలల కాలంలో రెండు సార్లు కూలింది. దీనిపై దర్యాప్తు జరపాలి.

– నితీష్ కుమార్, బీహార్ సీఎం

ఒడిశా రైలు దుర్ఘటన..

# విద్యుత్ షాక్‌తోనే 40 మంది మృతి

ఒడిశాలో గతవారం మూడు రైళ్లు ఢీకొన్న ఘోర ప్రమాదంలో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు 278 మంది దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. అయితే ఇందులో కనీసం 40 మంది విద్యుత్ షాక్ వల్లే ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రెస్క్యూ ఆపరేషన్‌ను పర్యవేక్షించిన ఓ పోలీసు అధికారి వెల్లడించారు.

ప్రమాదం తర్వాత ఘటనాస్థలంలో సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూ సిబ్బంది.. పట్టాలు తప్పిన బోగీల నుంచి మృతదేహాలను బయటకు తీశారు. అయితే ఇందులో కనీసం 40 మృతదేహాలపై ఎలాంటి గాయాలైన ఆనవాళ్లు కన్పించలేదని సదరు పోలీసు అధికారి తెలిపారు. ఇదే విషయాన్ని ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్పీ) కూడా తమ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో లైవ్ ఓవర్‌హెడ్ కేబుల్ తెగి బోగీలపై పడిందని, దీంతో విద్యుత్ షాక్ జరిగిందని రైల్వే పోలీసులు తెలిపారు.

"కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ గూడ్స్ రైలును ఢీకొట్టిన తర్వాత ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు పట్టాలు తప్పాయి. ఇందులో కొన్ని పక్కనున్న ట్రాక్‌పై పడ్డాయి. అదే సమయంలో ఆ మార్గంలో బెంగళూరు-హావ్‌డా ఎక్స్‌ప్రెస్ రావడంతో.. ఆ రైలు పట్టాలు తప్పిన కోరమాండల్ బోగీలను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు ఓవర్‌హెడ్ లోటెన్షన్ లైన్ విద్యుత్ తీగలు తెగి బోగీలపై పడ్డాయి. దీంతో విద్యుదాఘాతం కూడా చోటుచేసుకుంది. బోగీల మధ్య నలిగిపోవడంతో చాలా



మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఛిద్రమయ్యాయి. అయితే, దాదాపు 40 మృతదేహాలపై ఎలాంటి గాయాలు కన్పించలేదు. రక్తస్రావం జరిగిన ఆనవాళ్లూ లేవు. బోగీలపై లోటెన్షన్ వైర్ పడి విద్యుత్ ప్రసరించడంతో వీరు కరెంట్ షాక్‌కు గురై చనిపోయి ఉండొచ్చని భావిస్తున్నాం" అని ఆ పోలీసు అధికారి వెల్లడించారు.

ఈ ప్రమాదంపై ఒడిశా పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యంతో ప్రాణాలకు హాని కలిగించడం, మరణాలకు కారణమవ్వడం వంటి అభియోగాలతో ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ దుర్ఘటన వెనుక కుట్ర కోణం ఉందన్న ఆరోపణలు రావడంతో సీబీఐ రంగంలోకి దిగింది. నేడు ఘటనాస్థలానికి వెళ్లిన సీబీఐ అధికారుల బృందం దర్యాప్తు ప్రారంభించింది.

### ఒడిశా రైలు ప్రమాదంలో ఇంకా గుర్తించని 101 మృతదేహాలు ..

ఒడిశాలోని బాలాసోర్ లో ఘోర రైలు ప్రమాదం ఎన్నో కుటుంబాలను విషాదంలోకి నెట్టేసింది. గత శుక్రవారం మూడు రైళ్లు ప్రమాదానికి గురవ్వడంతో ఈ దుర్ఘటనలో 288 మంది మృతి చెందారు. దాదాపు వెయ్యి మందికిపైగా గాయపడ్డారు. అయితే ఈ దుర్ఘటన జరిగి మూడు రోజులు గడిచిపోయింది.

కానీ ఇంకా 101 మృతదేహాలను గుర్తించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఒడిశాలోని పలు ఆసుపత్రుల్లో ప్రస్తుతం 200 మందికిపైగా చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు.

అయితే ఈ ప్రమాదంలో 1100 మంది గాయపడగా ఇప్పటివరకు 900 మంది డిశ్చార్జ్ అయ్యారు. మరోవైపు బాలాసోర్ జిల్లాలోని బహనగా బజార్ స్టేషన్‌లో మూడు రైళ్లు ఢీకొన్న ఘటనపై సీబీఐ విచారణ ప్రారంభించింది.

ఇవాళ ఉదయం సీబీఐ అధికారులు ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకుని విచారణ మొదలు పెట్టారు.

### వంతెన కూలిన ఘటనలో గార్డు గల్లంతు



బిహార్‌లో నిర్మాణంలో ఉన్న ఓ వంతెనను కూల్చివేసిన సందర్భంగా సమీపంలో విధులు నిర్వహిస్తున్న ఓ గార్డు ఆచూకీ గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. భాగల్‌పూర్, ఖగడియా జిల్లాలను కలుపుతూ నిర్మిస్తున్న అగువానీ - సుల్తాన్‌గంజ్ వంతెన స్తంభాలు గత ఏప్రిల్ నెలలో తుపాను కారణంగా కొంతభాగం దెబ్బతిన్నాయి. బిహార్ ప్రభుత్వం వంతెన నిర్మాణానికి రూ.1.717 కోట్లు కేటాయించింది. 2015లో నీతీశ్‌కుమార్ శంకుస్థాపన చేసిన ఈ నిర్మాణం 2020 నాటికి పూర్తికావాల్సి ఉండగా, ఇప్పటికీ అసంపూర్తిగానే ఉంది. ఈ క్రమంలో డిజైన్ లోపాలతో ఆదివారం దానిని కూల్చివేసినట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఆ వంతెనకు సమీపంలో పనిచేస్తున్న గార్డు ఒకరు గల్లంతయ్యారు. 'వంతెన కూలిన తర్వాత నుంచి ఎస్పీ సింగ్లా సంస్థ తరఫున గార్డ్‌గా విధులు నిర్వర్తిస్తోన్న ఓ వ్యక్తి కనిపించకుండా పోయారు. ఇప్పటివరకు అతడి ఆచూకీ లభించలేదు. ప్రస్తుతం అతడి కోసం గాలింపు జరుగుతోంది'అని అధికారులు తెలిపారు. గడచిన 14 నెలల్లో ఆ వంతెన కూలడం ఇది రెండోసారి కావడం గమనార్హం. నిర్మాణంలో ఉన్న వంతెన కూల్చివేత ఘటనలో దోషులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ప్రకటించారు.'ఈ వంతెన నిర్మాణాన్ని సరిగ్గా చేపట్టలేదు. అందుకే ఏప్రిల్ 2022 నుంచి రెండుసార్లు కూలిపోయింది. ఇది చాలా తీవ్రమైన అంశం. దీనిపై సంబంధిత విభాగం సమగ్ర దర్యాప్తును ఇప్పటికే మొదలుపెట్టింది. దోషులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని సీఎం నీతీశ్ వెల్లడించారు.

## రెజ్లర్ల ఆందోళన.. బ్రిజ్‌భూషణ్ ఇంటికి పోలీసులు

లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ నివాసానికి పోలీసులు వెళ్లడం ఆసక్తి కలిగించింది. ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో ఉన్న ఆయన నివాసంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఆ ఇంట్లో ఉన్న సుమారు 12 మంది నుంచి వాంగ్మూలాన్ని సేకరించారు. ఆ స్టేట్మెంట్లను రికార్డు చేశారు.

వాంగ్మూలం ఇచ్చిన వారి పేర్లను, అడ్రస్, ఐడీ కార్డులను తీసుకున్నారు. సాక్ష్యం కోసమే ఆ డేటాను సేకరించినట్లు పోలీసులు వెల్లడించారు. రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌కు అనుకూలంగా ఉన్న అనేక మంది మద్దతుదారులను కూడా ఢిల్లీ పోలీసులు ప్రశ్నించారు. బ్రిజ్‌పై లైంగిక వేధింపుల కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఇప్పటి వరకు 137 మంది నుంచి స్టేట్మెంట్లను రికార్డు చేసింది. అయితే బ్రిజ్ ఇంటికి వెళ్లిన పోలీసులు ఆయనని విచారించారా లేదా అనేది తెలియాల్సి ఉంది. కాగా రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, సాక్షి మాలిక్, భజరంగ్ పూనియాలు రైల్వే ఉద్యోగాల్లో చేరడంతో ఆందోళన



ఆగిపోయిందంటూ వార్తలు వచ్చాయి. ఈ వార్తలను రెజ్లర్లు ఖండించారు. తాము ఆందోళన విరమించే ప్రసక్తే లేదని.. విధులు నిర్వహిస్తూనే తాము నిరసన వ్యక్తం చేస్తామని పేర్కొన్నారు. "హింస లేకుండా ఉద్యమాన్ని ఎలా కొనసాగించాలని ఆలోచిస్తున్నాం. మా సత్యాగ్రహాన్ని, ఉద్యమాన్ని బలహీనపరిచే కుట్ర ఇది. కేంద్ర హోంమంత్రితో సమావేశంలో తుది పరిష్కారం దొరకలేదు. మాకు హాని తలపెట్టాలనే ఉద్దేశంతోనే ఇలా తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తున్నారు." అంటూ తెలిపారు.

### మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తత...

### కాల్పుల్లో బీఎస్ఎఫ్ జవాను మృతి

మణిపూర్‌లో మరోసారి హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. జూన్ 5న రాత్రంతా సాగిన ఈ ఘర్షణల్లో ఒక బీఎస్ఎఫ్ జవాను మృతి చెందగా అస్సాం రైఫిల్ బలగాల్లోని ఇద్దరికి బుల్లెట్ గాయాలయ్యాయి. దీంతో వెంటనే అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్నెట్ సేవల వినియోగాన్ని జూన్ 10 వరకు పొడిగించింది మణిపూర్ ప్రభుత్వం.

మణిపూర్ లో మే 3న జరిగిన అల్లర్లలో మెయితేయి కుకీ తెగల మధ్య దారుణ హింసాకాండ చోటు చేసుకుంది. సుమారుగా 70 మంది ప్రాణాలు కోల్పోయారు. మెయితేయి తెగ వారు తమని ఎస్టీల్లో చేర్చాలని చేస్తున్న డిమాండ్ ను కుకీ తెగ వారు వ్యతిరేకించడమే ఈ అల్లర్లకు ప్రధాన కారణం. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుమారు 10 వేల అస్సాం రైఫిల్ బలగాలను మోహరించాయి. ఈ రెండు తెగల మధ్య సమన్వయాన్ని కుదిర్చి రాష్ట్రంలో శాంతిని నెలకొల్పే ప్రయత్నంలో భాగంగా స్వయంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మణిపూర్ లో పర్యటించిన విషయం తెలిసిందే. ఇప్పుడిప్పుడే పరిస్థితి సద్దుమణుగుతోందనుకుంటున్న తరుణంలో మళ్ళీ సోమవారం రాత్రి ఘర్షణలు చోటు చేసుకున్నాయి. మణిపూర్ సుగ్ను, సెరో ప్రాంతంలో బిఎస్ఎఫ్ బలగాలకు, తిరుగుబాటుదారులకు మధ్య జరిగిన కాల్పుల్లో ఒక బిఎస్ఎఫ్ జవాను మృతి చెందగా అస్సాం రైఫిల్ బలగాల్లోని ఇద్దరికి బులెట్ గాయాలయ్యాయి.

చైతన్యరథం
https://www.telugudesam.org/

భారత్‌లో జరిగిన రైలు ప్రమాదం విచారకరం. మృతుల కుటుంబాల బాధను మేము పంచుకుంటాం. భారత్‌కు అని విధాలా సాయం చేస్తాం. గాయాలపాలైన బాధితులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా

- రిషి సునాక్



# ఊపులో ఉక్రెయిన్, నిర్వేదంలో రష్యా!

## సైన్యానికి వోలోడిమిర్ జెలెన్స్కీ ప్రశంసలు

### బఖ్ముత్‌లో స్పందన భేష్

ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ తన దళాలను ప్రశంసించారు. ఉక్రెయిన్ దళాలు రష్యాతో అనేక విభాగాల్లో ముందుకు సాగాయి. ఊహాగానాల మధ్య పెరిగిన పోరాట కార్యకలాపాలు క్రైవ్ దీర్ఘకాలంగా ఎదురుచూసిన ఎదురుదాడిని సూచిస్తాయి. సోమవారం రాత్రి వీడియో ప్రసంగంలో, ఉక్రెయిన్ దళాలు చేపట్టిన ప్రతి ఆపరేషన్‌కు రష్యా హిస్టీరికల్ రియాక్షన్‌గా వర్ణించిన జెలెన్స్కీ ఎగతాళి చేశారు. 'నైపుణ్యంగా, నిర్ణయాత్మకంగా, సమర్థవంతంగా మా స్థానాలను కాపాడుకునేలా ఆక్రమణదారులను నాశనం, ముఖ్యంగా కదిలే రెండు ఉక్రెయిన్ యూనిట్లను వేరు చేశారు.

'పెద్ద ఎత్తున' ఉక్రెయిన్ దాడిని అడ్డుకున్నామని రష్యా



పేర్కొంటోంది. 'మన యోధులలో ప్రతి ఒక్కరికీ కృతజ్ఞుడను. బఖ్ముత్ దిశ బాగా చే'శారని తన ప్రసంగంలో చెప్పాడు. ఇది దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఎదురుదాడి ప్రారంభమైందో లేదో నేరుగా ప్రస్తావించలేదు. తాము అక్కడ వేసే ప్రతి అడుగును రష్యా ఎంత ఉన్మాదంగా గ్రహిస్తుందో చూస్తున్నామని అతను చెప్పాడు. 'ఉక్రెయిన్ గెలుస్తుందని శత్రువుకు తెలుసు. వారు దానిని చూస్తారు. వారు మీ దాడులు, సైనికులు, ముఖ్యంగా దొనేత్సక్ ప్రాంతంలో ధన్యవాదాలు చెబుతారని అన్నారు. ఉక్రెయిన్ భూ బలగాల కమాండర్ ఒలెక్సాండర్ సిర్‌స్కీ సోమవారం మాట్లాడుతూ, బఖ్ముట్ సమీపంలో తన దళాలు 'ముందుకు వెళ్లడం' కొనసాగించాయని చెప్పారు. రష్యా యోధులు, అధికారులు మాట్లాడుతూ, యుద్ధం సుదీర్ఘ రక్తపాత యుద్ధంగా మారిన తరువాత గత నెల చివరిలో నగరాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మాస్కో పేర్కొన్నప్పటికీ, అక్కడ పరిస్థితి 'చాలా కష్టం' అని చెప్పారు. ఉక్రెయిన్ తన దళాలు తూర్పు నగరంలో ఒక చిన్న స్థావరాన్ని నిలుపుకోవాలని పట్టుబట్టింది. రష్యన్ దళాలు బఖ్ముట్ సమీపంలోని బెర్కివ్కా గ్రామాన్ని "నెమ్మదిగా" విడిచిపెడుతున్నాయని, ఇది 'అవమానకరమైనది' రష్యన్ అధికారి ఒకరు చెప్పారు.

## రష్యా మాజీ గూఢచారి యుఎస్ జైల్లో మృతి

మాస్కో కోసం గూఢచర్యం చేసినట్లు ఒప్పుకున్న మాజీ ఎఫ్‌బీఐ ఏజెంట్ రాబర్ట్ హాన్సెన్, కొలరాడోలోని గరిష్ట భద్రతా కేంద్రంలో మరణించాడు. 2002లో జీవిత ఖైదు పడిన 79 ఏళ్ల హాన్సెన్ జైలులో స్పందించలేదు. అతను 1.4 మిలియన్ డాలర్ల నగదు, వజ్రాలు, గూఢచర్య కార్యకలాపాల కోసం రష్యన్ ఖాతాల్లో జమచేసిన నిధులను అందుకున్నాడు. అతన్ని ఎఫ్‌బీఐచరిత్రలో అత్యంత నష్టపరిచే గూఢచారిగా మార్చాడు.

## మైక్రోసాఫ్ట్‌కు 20 మిలియన్ డాలర్ల జరిమానా




తల్లిదండ్రుల అనుమతి లేకుండా పిల్లల నుండి చట్టవిరుద్ధంగా డేటాను సేకరించిన ఎఫ్‌టీసీ ఛార్జీలను పరిష్కరించేందుకు మైక్రోసాఫ్ట్ 20 మిలియన్ డాలర్ల జరిమానా చెల్లించడానికి అంగీకరించింది. కంపెనీ తన ఎక్స్‌బాక్స్ గేమింగ్ సిస్టమ్ ద్వారా పిల్లల సమాచారాన్ని పొందడం ద్వారా సీఓపీపీఏని ఉల్లంఘించింది. సెటిల్‌మెంట్‌కు మైక్రోసాఫ్ట్ పిల్లల వినియోగదారుల కోసం గోప్యతా రక్షణలను మెరుగుపరచడం,సీఓపీపీఏ నిబంధనలను పిల్లల డేటాను యాక్సెస్ చేసే థర్డ్-పార్టీ గేమింగ్ పబ్లిషర్లకు విస్తరించడం అవసరం.

## రష్యా రేడియో స్టేషన్లు హ్యాక్ : పుతిన్ నకిలీ ప్రసంగం ప్రసారం



క్రెమ్లిన్ ప్రకారం, రష్యా రేడియో స్టేషన్లు హ్యాకింగ్ సంఘటనను ఎదుర్కొన్నాయి, అక్కడ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ క్రైవ్ దళాల దాడిని, మూడు సరిహద్దు ప్రాంతాల్లో అత్యవసర చర్యలను ప్రకటిస్తూ చేసిన నకిలీ ప్రసంగం ప్లే చేయబడింది. క్రైవ్ ఎదురుదాడికి సిద్ధమవుతుండగా, బెల్గోరోడ్‌లో నివేదించబడిన చొరబాటు ప్రయత్నాలు, షెల్లింగ్‌తో పాటు ఈ సంఘటన జరిగింది. ఫేక్ మెసేజ్‌లోని వాయిస్ పుతిన్‌ను పోలి ఉంది.

# ఏకధ్రువం నుంచి బహుళత్వం వైపు

### కోవిడ్ అనంతరం వైఖరి మార్చుకున్న చైనా



గత సంవత్సరం కోవిడ్-19 ఆటంకాలు తొలగిందినప్పటి నుంచి చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ దౌత్యాన్ని పెంచారు గతేడాది చివర్లో చైనా తన జీరో-కోవిడ్ విధానాన్ని విడిచిపెట్టినప్పటి నుంచి బీజింగ్ తూర్పు నుంచి పడమర వరకు కొన్ని నిర్దుష్టమైన నిశ్చయాలతో నడుస్తోంది. భారతదేశంలోని గోవాలో ఒక శిఖరాగ్ర సమావేశం, సింగపూర్, దక్షిణాఫ్రికాలో సైనిక కసరత్తులు, జర్మన్ ఛాన్సలర్, ఫ్రెంచ్ ప్రెసిడెంట్ సందర్శనలు అలాగే చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ రష్యా, సౌదీ అరేబియాలో స్వయంగా పర్యటించడం బీజింగ్ ఇటీవలి సుడిగాలి దౌత్యానికి కొన్ని ఉదాహరణలుగా నిలుస్తాయి. 120 కంటే ఎక్కువ దేశాల్లో చైనా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. చైనా ఒంటరిగా ఉన్న రోజులు లేదా చైనా ప్రభుత్వం ప్రపంచ వ్యవహారాలను పక్కన నుంచి నిశ్శబ్దంగా గమనిస్తూ సంతృప్తి చెందినట్లు అనిపించిన రోజులు చాలాకాలం గడిచిపోయాయి. ఇప్పుడు బీజింగ్ ప్రపంచంలోని రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దాని స్థానానికి సరిపోయే దౌత్య హోదా కోసం చేరుకుంటోంది. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా యుఎన్‌లో చేరిన 50 సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా ఐక్యరాజ్యసమితి సమావేశంలో చేసిన ప్రసంగంలో, జిన్‌పింగ్ చైనా దౌత్యపరమైన పెరుగుదలను ఉద్దేశించి ప్రసంగించారు. యాహో యువాన్ యే యునైటెడ్ స్టేట్స్‌లోని సెయింట్ థామస్ విశ్వవిద్యాలయంలో చైనీస్ అధ్యయనాలను బోధిస్తున్నారు. అటువంటి ఆర్డర్ అంతర్జాతీయ వ్యవస్థను పాక్షికంగా భర్తీ చేస్తుందని, పాక్షికంగా చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ ప్రపంచ దృష్టికోణంతో మెరుగ్గా ఉండే కొత్త నిర్మాణాల సెట్‌గా మారుతుందని ఆయన అన్నారు. మంగోలియా, సెర్బియా మరియు దక్షిణాఫ్రికా నుంచి నాయకులను రెండు కార్యక్రమాలకు ఆహ్వానించారు. యుఎస్ శిఖరాగ్ర సమావేశంలో సంప్రదాయ వాషింగ్టన్ మిత్రులు ఎక్కువగా ఉన్నారు. బీజింగ్‌లో జరిగిన సమావేశంలో కజకిస్తాన్, రష్యా సూడాన్, వెనిజులా నాయకులున్నారు. రష్యా, మయన్మార్ వంటి దేశాలతో దౌత్య సంబంధాలను కొనసాగించడం లేదా మరింతగా పెంచుకోవడం వంటి ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలను ఆలింగనం చేసుకోవాలనే చైనా దృష్టిలో భాగంగా చైనా నాయకత్వం, మీడియా సీసీపీ సంభాషణ సమావేశాన్ని చిత్రీకరించింది. గత సంవత్సరం కోవిడ్-19 ఆటంకాలు తొలగించినప్పటి నుంచి చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ దౌత్యాన్ని పెంచారు. గతేడాది చివర్లో చైనా తన జీరో-కోవిడ్ విధానాన్ని విడిచిపెట్టినప్పటి నుంచి బీజింగ్ తూర్పు నుంచి పడమర వరకు కొన్ని నిర్దుష్టమైన నిశ్చయాలతో నడుస్తోంది. భారతదేశంలోని గోవాలో ఒక శిఖరాగ్ర సమావేశం, సింగపూర్, దక్షిణాఫ్రికాలో సైనిక కసరత్తులు, జర్మన్ ఛాన్సలర్, ఫ్రెంచ్ ప్రెసిడెంట్ సందర్శనలు అలాగే చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ రష్యా సౌదీ అరేబియాలో స్వయంగా పర్యటించడం బీజింగ్ ఇటీవలి సుడిగాలి దౌత్యానికి కొన్ని ఉదాహరణలుగా నిలుస్తాయి.

## ఖార్టూమ్‌లో కొనసాగుతున్న కాల్పులు



సోమవారం సూడాన్ రాజధాని ఖార్టూమ్ ప్రాంతాల్లో షెల్లింగ్, భారీ ఘర్షణలు చోటుచేసుకున్నాయని నివాసితులు తెలిపారు. ప్రత్యర్థి సైనిక వర్గాల మధ్య ఏడు వారాలకు పైగా వివాదం తర్వాత ఖార్టూమ్ డార్ఫర్ యొక్క పశ్చిమ ప్రాంతంలో చట్టవిరుద్ధం వ్యాప్తి చెందుతున్నట్లు నివేదికలు వచ్చాయి. సౌదీ అరేబియా, అమెరికా మధ్యవర్తిత్వంలో కాల్పుల విరమణ ఒప్పందం శనివారం ఆలస్యంగా ముగిసిన తర్వాత సైన్యం, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య పోరు తీవ్రమైంది. ఈ యుద్ధం సూడాన్‌లోని 1.2 మిలియన్లకు పైగా ప్రజలను నిర్మూలించింది. దాదాపు 400,000 మందిని పొరుగు దేశాలకు పారిపోయేలా చేసింది. సోమవారం, నివాసితులు దేశం విస్తృత రాజధానిని రూపొందించే మూడు నగరాల్లో వరుసగా రెండవ రోజు పోరాటాన్ని నివేదించారు. ఖార్టూమ్, ఓమ్‌దుర్మాన్, బహ్రీ. ఓమ్‌దుర్మాన్‌లో అరుదైన భూ ఘర్షణలు అలాగే షెల్లింగ్, తూర్పు ఖార్టూమ్ జిల్లాలో మరియు రాజధాని దక్షిణ అంచుల్లో పోరాటాలు జరిగాయని వారు చెప్పారు.